



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 26-9-2025 పేజీలు: 21

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


## ధాన్యలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



విశాఖపట్నం, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్: కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహోత్స వంలో భాగంగా గురువారం కనకమహాలక్ష్మి అమ్మవారు ధాన్యలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. (తరువాయి 7వ పేజీలో)

## ప్రమాదాలు తగ్గాలంటే పరివర్తన రావాలి

● ఏఐ సాయంతో ట్రాఫిక్ నిర్వహణ

విశాఖసిటీ, సెప్టెంబరు 25, మేజర్ న్యూస్: నగరంలో ట్రాఫిక్ సమస్యపై జిల్లా కలెక్టర్, సీపీలతో ఎంపీ శ్రీభరత్ కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స మీక్ష నిర్వహించారు. సమీ క్షలో వివిధ సాంకేతిక సంస్థల ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.



(తరువాయి 2వ పేజీలో)

## ఏసీబీకి చిక్కిన అవినీతి జలగలు..

- ముులగడా తహశీల్దార్ కార్యాలయం లో ఏసీబీ దాడులు
- 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన అధికారులు
- బ్రోకర్ తో అవినీతి కార్యకలాపాలు
- ఏసీబీకి వరుసగా ఫిర్యాదులు
- తహశీల్దార్ అవినీతి పై ఏసీబీ అరా..!


2వ పేజీలో

## అధికారుల్లో టెన్షన్ – టెన్షన్..!

➢ రీతూ సాహు మృతి కేసులో విచారణ ప్రారంభించిన సిబిఐ ➢ కేజీహెచ్ లో సిబిఐ బృందం ➢ పోస్టుమార్టం నివేదికపై ఆరా..! ➢ సిబిఐ విచారణతో అధికారులో గుబులు ➢ వైద్య సిబ్బందిపై ప్రశ్నల వర్షం..! ➢ పోలీసుల విచారణ పై అనేక అనుమానాలు..? ➢ ముగ్గురు సీపీలు మారిన జరగని న్యాయం



2వ పేజీలో

## ఆపరేషన్ లంగ్స్ కు తాత్కాలిక బ్రేక్

○ జీవిఎంసి చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు






(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో) దసరా పండుగ సందర్భంగా ఆపరేషన్ లంగ్స్ 2.0 ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌కు తాత్కాలిక విరామం ఇస్తున్నట్టు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. విశాఖ అభివృద్ధి దిశగా జీవీఎంసీ పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 2.0 కొనసాగుతోందని, అయితే దసరా వేడుకల దృష్ట్యా ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నామన్నారు. (తరువాయి 7వ పేజీలో)

## విశ్వవిద్యాలయం లో ఉద్రిక్తత..!



★ ఏయూలో గుండెపోటుతో విద్యార్థి మృతి ★ సిబ్బంది నిర్లక్ష్యంతో మృతి చెందినట్లు విద్యార్థుల ఆందోళన ★ సమయానికి అంబులెన్స్ లో ఆక్సిజన్ లేకపోవడంతో మృతి చెందినట్లు ఆరోపణ ★ ఏయూ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి పై విమర్శలు ★ ఏయూ చుట్టూ రాజకీయాలు ★ కొత్త విసి వచ్చిన మారని పరిస్థితులు


6వ పేజీలో

# ప్రమాదాలు తగ్గాలంటే పరివర్తన రావాలి

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ సిటీ పర్యాటకంగా.. అటు ఆర్థికంగా దినదిన వర్ధమానంగా ఎదుగుతున్న మహా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన పరిష్కారం కనుగొనాల్సి ఉందని స్థానిక ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ట్రాఫిక్ నిర్వహణ సులభమైన పద్ధతుల ద్వారా సాగాలని, ప్రజల రాకపోకలు ప్రయాణాలు ప్రశాంత వాతావరణంలో సాగాలనీ సూచించారు. దీనికి ఆధునిక స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించినట్లయితే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, నిర్వహణ కూడా సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖపట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ, నిబంధనల ఉల్లంఘన, అపరాధ రుసుం విధింపు, వసూళ్లు, ప్రజల పరివర్తన అంశాలపై సమీక్ష జరిపారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై ఆయన అభిప్రాయాలను వెల్లడించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీలు పలు అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడిస్తూ, సూచనలు అందజేశారు. ఈ క్రమంలో బృహస్పతి, అవిరోస్, ఆర్కడిస్, నయన్ అనే సాంకేతిక సంస్థల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు చేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఇండోర్, లక్నో, ఢిల్లీ ఇతర నగరాల్లో అవలంబిస్తున్న సాంకేతిక విధానాల గురించి తెలియజేశారు. సాంకేతిక సహాయంతో ఏ విధంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి వచ్చునేది వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఘటనలను ఏ విధంగా నమోదు చేయవచ్చు తదితర అంశాలపై ఇటీవల చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు నమూనాలను వివరించారు. నగరంలో ఎయిర్ పోర్టు రోడ్డు, ఆర్కే బీచ్, బిర్లా జంక్షన్, పంజాబీ హోటల్, ఆర్ & బి జంక్షన్లలో సేకరించి నమూనాలను ప్రదర్శించారు. విశాఖలో భవిష్యత్తు ట్రాఫిక్ సమస్య, సిగ్నలింగ్ వ్యవస్థ అనుసంధానం, డ్యాష్ బోర్డు నిర్వహణ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ అలెర్ట్స్, పార్కింగ్ రూల్స్ తదితర అంశాలపై విపులంగా ప్రజెంటేషన్ చేశారు.

**అక్టోబర్ చివరి నాటికి టెండర్ల ప్రక్రియ...**

అనంతరం ఎంపీ మాట్లాడుతూ సాంకేతిక సహాయాన్ని సమృద్ధిగా వినియోగించినట్లయితే ప్రమాదాలు తగ్గటంతో పాటు, ప్రజల్లో పరివర్తన కూడా కలుగుతుందని, నిబంధనల ఉల్లంఘన తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు సులభంగా ప్రయాణాలు సాగించేలా ఆధునిక పద్ధతులు ఉండాలని, ఆ దిశగా అధికారులు, సాంకేతిక నిపుణులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ విశాఖపట్టణం నగరానికి తగిన విధంగా సాఫ్టవేర్ ను రూపొందించాలని, ప్రజల అవసరాలకు తగ్గట్టు, ట్రాఫిక్ నియంత్రణకు సరైన పరిష్కార మార్గాలను చూపే సంస్థ సేవలను వినియోగించుకునేందుకు విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అక్టోబర్ తొలి వారంలో జీవీఎంసీ నుంచి ఆర్.ఎఫ్.పి.(రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) సిద్ధం చేయాలని వాటిని సాంకేతిక సంస్థలకు పంపించాలని సూచించారు. ఆర్.ఎఫ్.పి.లను క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు, సలహాలు అందజేయాలని ఆయా సంస్థల ప్రతినిధులకు చెప్పారు. అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలు పూర్తయితే అక్టోబర్ చివరి నాటికి టెండర్లను పిలవాలని జీవీఎంసీ అధికారులకు ఎంపీ సూచించారు. జిల్లా కలెక్టర్, సీపీ వివిధ అంశాలపై సూచనలు చేసి, అభిప్రాయాలను వెల్లడించారు.

# యువ నాయకుల ప్రసంగ పోటీల రిజిస్ట్రేషన్



**విశాఖ సిటీ, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ యువ నాయకుల ప్రసంగ పోటీల రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు విశాఖపట్నం జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి కొల్లి కవిత తెలిపారు. వికసిత్ భారత్ యువ నాయకుల ప్రసంగ పోటీలో పాల్గొనాలని ఆమే కోరారు. మై భారత్ నిర్వహిస్తున్న ఆన్లైన్ క్విజ్ ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుండి మొదలై 15అక్టోబర్ ముగుస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా యువతను క్విజ్ ద్వారా ఎంపిక చేసి వారికి వివిధ స్థాయిల్లో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. యువ నాయకుల ప్రసంగ పోటీల ద్వారా ఎంపికైన యువత భారత ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకునే అవకాశం లభిస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాన్ని సాధించడం కోసం తమ విలువైన ఆలోచనలు, సూచనలు ప్రధాన మంత్రికి ఇచ్చే అద్భుతమైన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంగ్లం సహా 12 భారతీయ భాషల్లో ఏదైనా ఒక భాష ద్వారా క్విజ్ లో పాల్గొన వచ్చున్నారు. 2025 సెప్టెంబర్ ఒకటవ తేదీ నాటికి 15-29 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి జలగలు..

(మొదటి పేజీ తరువాయి)

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారాయి. ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి ప్రజల నుంచి అడ్డంగా దోచుకుంటున్నారు. ఈ విషయంలో నేరుగా ఇన్వాల్వ్ కాకుండా బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తున్నారు. జీవీఎంసీ, రెవెన్యూ, పోలీసు శాఖలలో ఎక్కువగా ఏసీబీకి పట్టుబడిన వారిలో ఉన్నారు. తాజాగా పశ్చిమ నియోజకవర్గంలో ములగడా తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. సర్వే సర్టిఫికెట్ కోసం సిబ్బంది లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ సిబ్బందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది .వారిపై కేసులను నమోదు చేసింది. సర్వే సర్టిఫికెట్ కోసం ఒక వ్యక్తి రెవెన్యూ సిబ్బందిని సంప్రదించడంతో వారు అతని నుంచి సర్టిఫికెట్ కోసం రూ30వేలు లంచం డిమాండ్ చేశారు. ములగాడ తహశీల్దార్ కార్యాలయం సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ ఆ వ్యక్తి నుంచి సర్టిఫికెట్ కోసం లంచం రూపంలో 30000 ఇవ్వాలని చెప్పడంతో ఆ వ్యక్తి షాక్ తిన్నాడు. స్థానిక యువ రాజకీయ నేత సారధ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిపనికి కొందరు ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. జింక్ గేట్ ఎదురుగా స్పేర్ పార్ట్స్ దుకాణం వెనుక డేవిడ్ అనే వ్యక్తి ఒక రూమ్ తీసుకొని అవినీతి కార్యకలాపాలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ గదిలోనే ప్రతిరోజు రాత్రి వేళ కొందరు కార్యాలయం ఉద్యోగులు మందు పార్టీలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారని అభియోగాలు ఉన్నాయి. ఏ పని జరగాలి అంటే ఆ వ్యక్తి చేతుల మీదుగా తహసీల్దార్ కార్యాలయంకి ఫైల్ వెళ్ళాసిందే అన్నట్లు అక్కడ పరిస్థితులు ఏర్పడ్డాయి. గతంలో ములగాడ కార్యాలయంలో పనిచేసిన తహసీల్దార్లు అందరూ ఈ వ్యక్తి ను దూరం పెడితే ఇప్పుడు టీడీపీ యువనేత అండదండలతో తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి కార్యకలాపాలు చక్కపెడుతున్నాడు ఈ వ్యక్తి సర్వే సర్టిఫికెట్ విషయంలో సిబ్బంది 30000 లంచం అడిగిన సందర్భంగా బాధితుడు ఏసీబీ ఆశ్రయించడం జరిగింది. బాధితుడు ఫిర్యాదుతో అవినీతికి పాల్పడిన ఉద్యోగులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ప్రస్తుతం ములగడా తహశీల్దార్ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్న జిల్లా కలెక్టర్ దృష్టి సారించడం లేదని ఆరోపణలు గట్టిగా ఉన్నాయి.

# అధికారుల్లో టెన్షన్ - టెన్షన్..!

(మొదటి పేజీ తరువాయి)

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

విశాఖలో బెంగాల్ విద్యార్థిని రీతూ సాహు అనుమానాస్పద మృతిపై కొన్నేళ్లుగా ఆమె తండ్రి న్యాయపోరాటం చేస్తున్నారు. చివరికి కోర్టు ఆదేశాలతో సిబిఐ రంగంలోకి దిగింది.

గురువారం సిబిఐ బృందం విశాఖ కేజిహెచ్కు చేరుకుంది. అక్కడ వైద్యులపై ప్రశ్నల వర్షం కురిపించింది. సిబిఐ విచారణతో అధికారులలో టెన్షన్ మొదలైంది. విద్యార్థిని రీతూ సాహు కు సరైన వైద్యం అందించకపోగా తప్పుడు పోస్టుమార్టం రిపోర్ట్ అందించారని ఆరోపణల నేపథ్యంలో సిబిఐ బృందం పలువురు వైద్యులను ప్రశ్నించింది. ఈ కేసులో పోలీసుల విచారణలో డొల్ల తనం కనిపిస్తున్నట్లు గుర్తించింది. అటు పోలీసులు ఇటు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నట్లు సిబిఐ బృందం నిర్ధారణకు వచ్చింది. బెంగాల్ విద్యార్థిని రీతూ సాహు మృతి పై అప్పట్లో అనేక ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా ఆమె చదువుతున్న విద్యాసంస్థ యాజమాన్యం పైన అలాగే విచారణ చేసిన పోలీసులు పైన విమర్శలు వచ్చాయి. ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు అటు కళాశాల యాజమాన్యం ఇటు పోలీసులు అలాగే వైద్యులు కూడా తమ వంతు సహాయం అందించినట్లు విద్యార్థిని తండ్రి తీవ్ర ఆరోపణలు చేశారు. తమ కుమార్తెను హత్య చేసి ఆమెను బిల్డింగ్ పై నుంచి కిందకు పడకు వేశారని, తర్వాత దానిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని ఆమె తండ్రి కోర్టులో కూడా కేసు వేశారు. విశాఖలో స్థానికంగా ఏ అధికారి నుంచి కూడా తనకు మద్దతు లభించలేదని ప్రతి ఒక్క అధికారి తమ కుమార్తె మరణాన్ని ఆత్మహత్యగా చూపించారని, ఇందులో పెద్ద కుట్ర దాగి ఉందని అధికారులు అందరూ కుమ్మక్కై తమ కూతురికి అన్యాయం చేస్తారని అతను ఆరోపించారు. ఈ వ్యవహారంపై బెంగాలలో కూడా అతను కేసు నమోదు చేశారు అక్కడ ముఖ్యమంత్రి కూడా దీనిపై స్పందించి విచారణకు ఆదేశించడం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయంపై సీరియస్గా స్పందించి ఉన్నతాధికారి స్థాయిలో విచారణ కూడా చేపట్టింది. అయితే ఎందుకో ఈ కేసు ఒక కొలిక్కి రాలేదు. అధికారుల విచారణలో తీవ్ర జాప్యం జరగడం కనిపించింది. విశాఖ నగరానికి ముగ్గురు పోలీస్ కమిషనర్లు మారినప్పటికీ ఈ కేసులో ఎటువంటి పురోగతి లేదు. ఈ కేసులో వాస్తవాలను నిగ్గు తేల్చడానికి ఆమె తండ్రి మాత్రం జాతీయ స్థాయిలో తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఎట్టకేలకు సిబిఐ కూడా రంగంలో దిగింది. అప్పట్లో ఈ కేసు విచారణ చేపట్టిన అధికారులకు టెన్షన్ మొదలయింది. విద్యార్థిని మృతిని ఆత్మహత్యకు చిత్రీకరించేందుకు కొందరు అధికారులు చేసిన తప్పిదాలను సిపిఐ దృష్టిలోకి రావడంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



**కేజీహెచ్ కు సిబిఐ అధికారుల బృందం..**

బెంగాల్ విద్యార్థిని రీతూ సాహు సంచలన కేసు దర్యాప్తు లో భాగంగా కేజీహెచ్ కు సిబిఐ అధికారులు చేరుకొని తమ విచారణ ప్రారంభించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో విచారణ చేశారు. 2023 జూలై 14 న అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థిని రీతూ సాహు కేసులో ఎటువంటి పురోగతి లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. అప్పట్లో పోస్ట్ మార్టం నివేదికను, చికిత్స అందించిన వివరాలు పైకూడా సిబిఐ అధికారులు ఆరా తీశారు. కేజీహెచ్ లో సిబిఐ అధికారులు తనిఖీలతో మళ్ళీ అధికారులకు టెన్షన్ మొదలయ్యింది. బెంగాల్ విద్యార్థి రీతు మరణ కేసు ధ్రువీకరణ పత్రంపై సి.బి.ఐ అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది.

**సిబిఐ ప్రశ్నల వర్షం..!!**

ఆరుగురు వైద్యుల బృందం ఇచ్చిన తప్పుడు రిపోర్టు ఎలా ఇచ్చారంటూ కేజీహెచ్ వైద్య సిబ్బందిపై సి.బి.ఐ అధికారులు ప్రశ్నలు వేసినట్లు భోగట్టా. డిసిఎస్ ఆర్ఎమ్ఓ ఇవ్వాల్సిన రిపోర్ట్ ను జూనియర్ వైద్యుడు ఇవ్వడంపై ప్రశ్నించారు. అప్పటి సూపరింటెండెంట్ పేషీలో ఉన్న జూనియర్ డాక్టర్ సంతకం ఎలా చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై పూర్తి నివేదిక ఇవ్వాలంటూ సిబిఐ బృందం కోరింది. అలాగే ప్రాథమిక వైద్యం అందించిన ఆసుపత్రిని ఎందుకు తనిఖీ చేయలేదంటూ మరో ప్రశ్న కూడా వేసినట్లు తెలుస్తుంది.

**పోలీసుల విచారణ పై అనుమానాలు..**

ఫోర్త్ టౌన్ పోలీసులు వేసిన ఎఫ్ ఐ ఆర్ పై సి.బి.ఐ బృందం అనుమానాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది. విచారణ చేసిన అధికారుల నిర్లక్ష్యం పై సీబీఐ ఆరా తీస్తుంది. కాలేజీ యాజమాన్యంతో పోలీసులు కుమ్మక్కయ్యారనే ఆరోపణల నేపథ్యంలో దీనిపై కూడా సిపిఐ దృష్టి సారించింది. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులకు ప్రయత్నించారనే ఆరోపణలు కూడా వస్తున్న నేపథ్యంలో సి.బి.ఐ మరింత లోతుగా విచారణ చేయాలని భావిస్తుంది.

**న్యాయం చేయాలి..**

న్యాయం చేయాలని మృతురాలు తండ్రి రెండేళ్లుగా ఎదురు చూపులు చూసిన ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో ఆయన జాతీయ స్థాయిలో తన పోరాటాన్ని కొనసాగించారు.

కన్నకుతురు లోకం విడిచి వేళ్లిపోవడంతో అతని కుటుంబం కన్నీటి పర్యంతం అయింది. పోలీసులు,ఆకాష్ బైజుస్ విద్యా సంస్థ,వైద్యులు వల్లనే తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముగ్గురు సీపీ లు మారిన తనకు ఇంకా న్యాయం జరగలేదని వాపోయారు. సీబీఐ రంగ ప్రవేశంతో పూర్తిస్థాయి విచారణ జరిగితే తనకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని అతను భావిస్తున్నారు. తనకు న్యాయం జరిగేంత వరకు తన పోరాటం కొనసాగిస్తూ ఉంటానని వెల్లడించారు.




# రోడ్డు భద్రతకు ప్రత్యేక డ్రైవ్‌లు.

**- సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 26 వరకు.**

**- జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు.**



**అనకాపల్లి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** తాజాగా నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని 7 గురు మరణించిన సంఘటనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాణనష్టాలు సంభవిస్తున్న నేపథ్యంలో, రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలోని ఎస్.హెచ్.ఓ లు తక్షణమే కింది అంశాలపై ప్రత్యేక డ్రైవ్‌లు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్

26 వరకు చేపట్టాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ పై ప్రత్యేక డ్రైవ్‌లు, ముఖ్యంగా నేషనల్ హైవేలు స్టేట్ హైవేలపై. రాంగ్ పార్కింగ్ / నో పార్కింగ్ ఏరియాల్లో వాహనాల నిలిపివేత పై కఠిన చర్యలు. హెల్మెట్ / హెడ్‌గేర్ ధరించని డ్రైవర్లు, పిలియన్ రైడర్లపై ప్రత్యేక డ్రైవ్‌లు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన తనిఖీలు. 'స్టాప్ వాష్ అండ్ గో' కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించి, అలసటగా ఉన్న డ్రైవర్లను విశ్రాంతి తీసుకునేలా చేయడం చేయాలని ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, "రోడ్డు ప్రమాదాలను నివారించడం అందరి బాధ్యత. ప్రజల ప్రాణాలు కాపాడటంలో పోలీసులు ముందుండాలి. కాబట్టి ప్రతి ఎస్.హెచ్.ఓ నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, వారపు నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని ఎస్పీ తెలిపారు.

# నూతన పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు

**- పారిశ్రామిక వేత్తల దరఖాస్తులను త్వరగా ఆమోదించాలి**

**- 46 భారీ, అతిభారీ పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు రు 2,89,161.85 కోట్ల పెట్టుబడులు, 1,56,556 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

**- డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ విజయకృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సత్వరమే అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సహక కమిటీ (డీఐఈపీసీ) 16వ జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.నరసింహారావులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత జులై 29న జరిగిన సమావేశం తరువాత నుంచి ఇప్పటి వరకు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు 1573 దరఖాస్తులు రాగా, వాటిలో 1462 దరఖాస్తులను ఆమోదించామని ఆమె తెలిపారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడి మిగిలిన దరఖాస్తులను త్వరగా ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 12 పరిశ్రమలకు సంబంధించిన వివిధ రాయితీల కోసం 21 దరఖాస్తులు రాగా, రూ.7.46 కోట్ల విడుదలకు కమిటీ సమావేశంలో ఆమోదం తెలిపామన్నారు. నక్కపల్లి లో నూతనంగా వరాహ పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు, జిల్లాలో నూతనంగా 46 భారీ, అతి భారీ పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు వివిధ దశల్లో వున్నాయని వీటి ద్వారా రూ.2,89,161.85 కోట్ల పెట్టుబడులు, 1,56,556 మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించే అవకాశాలు వున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ముకుందరావు, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ సెంతిల్ కుమార్, ఫ్యాప్ షియా జిల్లా సమన్వయ కర్త వై సాంబ శివ రావు, జిల్లా కర్మాగారాల ఉప ముఖ్య ఇన్స్పెక్టర్ పరమేశ్వర రావు, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, జిల్లా నైపుణ్యా అభివృద్ధి శాఖ అధికారి గోవిందా రావు, విద్యుత్ శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ ప్రసాద్ జిల్లా రిజిస్ట్రార్ మన్మథ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడ్స్ వ్యాన్ ఢీకొని బాలుడు మృతి



**వి మాడుగుల, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మాడుగుల గ్రామం జగ్గన్న చావిడి జంక్షన్ వద్ద గుంపాన జయంత్ వయసు 7 సంవత్సరాలు తండ్రి అచ్యుతరావు రోడ్డు దాటుతుండగా బోయపాడు గ్రామం వైపు నుండి వెళ్తున్న ఏపీ 35%ఔ% 3587 నెంబర్ గల టాటా ఏసీ గూడ్స్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా తన వాహనాన్ని నడిపే సదరు జయంత్ ను ఢీ కొనగా రోడ్డు మీద పడి పోగా వాహనం ముందు టైరు చాతి పైభాగం నుండి వెళ్లిపోగా నోటి నుండి రక్తస్రావమై శరీరంపై గాయాలు అయినట్లు తండ్రి తెలిపారు వి మాడుగుల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా డ్యూటీ డాక్టర్ పరీక్షించే అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించినట్లు ఆయన తండ్రి గుంపానఅచ్యుతరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి నారాయణరావు తెలిపారు

# అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్ ల కోసం భవనం ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్ ల కోసం నిర్మించిన భవనాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ భవనంలో చీఫ్ విప్, విప్ ల కోసం 16 క్యాబిన్ లు, అదేవిధంగా డైనింగ్, మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పీకర్ , గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాన్ని మంత్రి డాక్టర్ నారాయణ , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు. సుమారు ఐదు కోట్ల రూపాయల అంచనాతో నిర్మాణం చేపట్టగా, కేవలం 3 కోట్ల 57 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేయడం జరిగిందని వివరించారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయడంలో సహకరించిన మంత్రివర్యులు నారాయణ గారికి, పయ్యావుల కేశవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మీడియా పాయింట్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## సర్పంచ్ అల్లంపల్లి శిరీష చొరవతో

# మాకవరపాలెంలో 104 వాహన వైద్య సేవలు

**నర్సీపట్నం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మాకవరపాలెం గ్రామంలో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం 104 వాహన సేవలు నిలిచిపోయాయని సర్పంచి శిరీష తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సేవలు తిరిగి పునరుద్ధరించాలని స్థానిక సర్పంచ్ అల్లంపల్లి శిరీష కృషి చేశారు. వృద్ధులు ,దివ్యాంగులు,గర్భిణీ స్త్రీ ల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని దీని విషయమై పలు మండల పరిషత్ సమావేశాల్లో లేవనెత్తడమే కాకుండా మాకవరపాలెంలో 104 వైద్య సేవలు పునరుద్ధరించాలని కోరుతూ ఉన్నత వైద్య అధికారులకు వినతుల సమర్పించారు. ఎట్టకేలకు డిప్యూటీ డిఎంహెచ్వో జ్యోతి గారు 104 మంజూరు చేశారు. ఈ 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి నెలలో 4వ గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు 104 సేవలు మాకవరపాలెం అంబేద్కర్ కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఆదించనున్నామని తెలియజేశారు. డాక్టర్ సీతామలక్ష్మి గారు బీ పీ, షుగర్, గర్భిణీలకు పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. సుమారు 100 మందికి వైద్య సేవలు అందించారు.ఒక



వాహనంలో సుమారుగా 86 రకాల మందులు అందుబాటులో ఉంచామని, బవ్య హెల్థ్ సర్వీసెస్ ఏపీ 104 సేవల విభాగం నర్సీపట్నం డివిజన్ అధికారి కే వెంకట అప్పారావు తెలిపారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రుత్తల నాని, అల్లంపల్లి వెంకటరమణ, స్థానిక ఆశా వర్కర్లు మరియు అంగనవాడి కార్యకర్తలు , డీఈవో నాయుడు, డ్రైవర్ దేముడుబాబులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను

# సన్మానించిన సర్పంచ్




**పరవాడ, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెదముషిడివాడ పంచాయతీ పారిశుధ్య కార్మికులు ను గురువారం పంచాయతీ కార్యాలయంలో సన్మానించిన సర్పంచ్ పల్లా నాగమణి, మాజీ సర్పంచ్ బంధం నూక రత్నం వెంకట రమణ తదితరులు.

## అక్టోబరు 10న

# రెడ్ క్రాస్ సొసైటీ సాధారణ సమావేశం

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** భారత రెడ్క్రాస్ సొసైటీ, అనకాపల్లి జిల్లా శాఖ నూతన నిర్వహణ కమిటీ ఏర్పాటు నిమిత్తం అక్టోబరు 10వ తేదిన సాధారణ సమావేశం నిర్వహించబడునని అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలియజేసారు. భారత రెడ్క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వారు తెలియజేసిన ప్రకారం, భారత రెడ్క్రాస్ సొసైటీ బ్రాంచ్ కమిటీ నియమావళి, 2017 నిబంధనలలోని నిబంధన 13 ప్రకారం, ప్రతి జిల్లాలో జిల్లా శాఖ నిర్వహణ కమిటీని మూడు (03) సంవత్సరాల కాలపరిమితికి ఏర్పాటుచేయవలసినదిగా పేర్కొనబడినదని, ప్రస్తుత అనకాపల్లి జిల్లా శాఖ నిర్వహణ కమిటీ యొక్క పదవీకాలం జూన్ 9వ తేదీ నాటికి ముగిసినదని, నూతన జిల్లా శాఖ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయుటకు తక్షణం అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర శాఖ కోరినదని తెలిపారు.




## స్వచ్ఛత-హి-సేవలో చీపురు పట్టిన డిపిఒ



**మెరకముడిదాం సెప్టెంబరు 25 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండల కేంద్రంలో ఎంపిడిఓ సుధాకర్ పట్నాయక్ ఆధ్వర్యంలో "ఏక్ దిన్-ఏక్ గంట-ఏక్ సాత్" కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల ప్రత్యేక అధికారిగా ఉన్న, జిల్లా పంచాయతీ అధికారి డి.వి.మల్లిఖార్జున రావు పాల్గొన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు చీపురు పట్టి చెత్తను ఊడ్చి పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మన ఇంటి పరిసరాలు పరిశుభ్రతగా ఉంచితే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు.

# మన ఊరును బాగుచేసుకుందాం

### - జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పిలుపు



**విజయనగరం, సెప్టెంబరు 25, మేజర్ న్యూస్ :** రోజుకో గంట కేటాయించి మన ఊరును బాగుచేసుకుందామని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో గురువారం ఉదయం ప్రారంభించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విజయనగరం సాధించేందుకు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 12 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథీ నినాదంతో ముందడుగు వేయాలని కోరారు. కనీసం రోజుకో గంటపాటైనా సమాజానికి సేవ చేయడం ప్రతీఒక్కరికీ స్ఫూర్తి కావాలని సూచించారు. మన ఇంటితోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమన్నారు. దీనివల్ల పరిసరాలు శుభ్రంగా ఉండటంతోపాటు, పర్యా వరణ పరిరక్షణ, వివిధ రకాల వ్యాధుల నివారణకు దోహదపడుతుందని సూచించారు. అందువల్ల ప్రతీఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములుకావాలని కోరారు. మన ఊరు బాగుండాలంటే అందుకు మనమే ముందుడగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీరోజు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం జరుగుతోందని చెప్పారు. అయినప్పటికీ కొంతమంది చెత్తను పారిశుధ్య కార్మికులకు ఇవ్వకుండా, కాలవల్లోను, రోడ్ల ప్రక్కనా వేసేస్తున్నారని చెప్పారు. ఈ అలవాటును మానుకోవాలని, కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే చెత్తను అందజేయాలని సూచించారు. మన విజయనగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీఒక్కరూ తమవంతు సహకారాన్ని అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెసి సేథుమాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, ఇతర అధికారులు, పలువురు నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలెక్టరేట్ను 9 విభాగాలుగా విభజించి, వివిధ ప్రభుత్వ శాఖలకు అప్పగించడం ద్వారా పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి శుభ్రం చేశారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - డీఎస్పీ రాఘువులు



**రామభద్రపురం, సెప్టెంబరు 25 (మేజర్ న్యూస్) :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి ఇన్చార్జ్ డీఎస్పీ రాఘువులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఫేక్ కాల్స్కు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపడం వలన ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని దీనిపై వాహనచోదకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆటోలో డ్రైవర్ ముందు సీటులో కూర్చోరాదని, హెచ్చరిక బోర్డుల వద్ద రాష్ డ్రైవింగ్ చేయవద్దని కోరారు. అలాగే జిల్లాలో గంజాయి నిర్మూళనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత మత్తు మందులకు బానిస కాకూడదని తెలిపారు. దీనివలన ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గంజాయి విక్రయించినా, వినియోగించినా చట్టరీత్యా నేరమని, దీనిపై ప్రభుత్వం కఠినమైన చట్టాలు తెచ్చిందని తెలిపారు. ఈగల్ టీముల ద్వారా గంజాయి నిర్మూళనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# బస్తా యూరియాకు క్యూలో "మహిళా లోకం".!


### - అక్క చెల్లెమ్మలకు ఎంత కష్టం! - గంటల తరబడి క్యూలో అగచాట్లు.!





**మెరకముడిదాం సెప్టెంబరు 25 మేజర్ న్యూస్ :** ఒక బస్తా యూరియా గురువారం గంటల తరబడి మహిళలు మండుటెండలో నిల్చున్నారు. మెరక ముడిదాం మండలం బైరిపురం లో యూరియా కోసం మహిళలు పడిన కష్టాలు వర్ణనాతీతం. మహిళలను ఆదుకొని అన్ని విధాల లక్షాధికారులుని చేస్తామని చెబుతున్న సంగతేమోగానీ, మూట ఎరువుకోసం వారిని గంటల తరబడి మండు టెండలో నిలబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తల్లికి ఉంగరం చేయించనివాడు, పిన్నమ్మకు వడ్డాణం చేయిస్తానన్న చందంగా వ్యవసాయ అధికారులు మాటలు కోటలు దాటుతున్నా, చేతలు మాత్రం గడప దాటని తీరుగా ఉందన్న సెటైర్లు పేలుతున్నాయి. బస్తా యూరియా కోసం అన్నదాతలు ఎన్ని అవస్థలు పడుతున్నారో నిత్యం మండలం లో ఏదో ఒక చోట చూస్తూనే ఉన్నాం. అయితే, మండలంలోని బైరిపురంలో గురువారం యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఆడవారు పడ్డ అగచాట్లు చూస్తే శత్రువుకి సైతం సానుభూతి కలిగేలా ఉన్నాయి. రైతులు పొలాల్లో ఉన్నందున వారి తరపున వారి కుటుంబ మహిళలు యూరియా కోసం రోడ్డెక్కిన దుస్థితి దాపురించింది. క్యూలైన్లలో గంటల కొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీరిలో చంటి పిల్లల తల్లుల కష్టాలు వర్ణనాతీతం. చంటి బిడ్డల్ని పెద్దవాళ్ళకి అప్పగించి, మగవారి బాధ్యతను భుజాన వేసుకొని మండుటెండలో నానా ఇబ్బందులు పడ్డారు. ఇంటివద్ద చంటి బిడ్డలు ఎలా ఉన్నారో అనే టెన్షన్ ఒకవైపు, పోనీ, లైన్లో ఉన్నవారికి చెప్పి ఒకసారి వెళ్లివద్దామంటే యూరియా దొరుకుతుందో లేదోనన్న ఆందోళన మధ్య వారు ఎటూ తేల్చుకోలేక సతమతమైన తీరు హృదయ విదారకంగా కనిపించింది. వృద్ధ మహిళల కష్టాలు మరీ బాధను కలిగించాయి. ఎక్కువసేపు క్యూలో నిలుచుని ఉండలేక, అలాగని మధ్యలో వచ్చేయలేక మానసిక సంఘర్షణకు లోనయ్యారు. ఒక్కబస్తా ఎరువుకోసం ఇన్ని అగచాట్లు మునుపెన్నడూ ఎరుగమని పాతతరం రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదిలా ఉండగా మండల ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి మల్లిఖార్జునరావు, తహసీల్దార్ సులోచనారాణి, ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్, ఏ డీ కోటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారిణి శ్రావణి తేజ తదితరుల పర్యవేక్షణలో జరిగిన యూరియా పంపిణీ సందర్భంగా తోపులాటలు తొక్కిసలాటలు లేనప్పటికీ, వృద్ధులు, మహిళలు పడ్డ కష్టాలు మాత్రం యధావిధిగా కొనసాగాయి.

## కాత్యాయనీ దేవిగా పూజలు అందుకున్న కనక దుర్గమ్మ



**లక్క వరపు కోట, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్) :** మండలంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి సందర్భంగా బుధవారం దుర్గమ్మ అన్న పూర్ణ దేవిగా భక్తులచే పూజలు అందుకోగా గురువారం కాత్యాయనీ దేవిగా పూజలు అందుకుంది ఎల్.కోట మేజర్ పంచాయతీలోని శ్రీ సీతారామాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శ్రీ గురు బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని గురువారం కాత్యాయనీ మాతగా అలంకరణ చేసి వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ భక్తుల చే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సంతాన పాశుపతి హెూమం నిర్వహించారు. కాత్యాయనీ మాత అవతార విశేషాలు భక్తులకు శ్రీ హరి శర్మ వివరించారు. అమరకోసం పార్వతి దేవికి ఇచ్చిన రెండో పేరు కాత్యాయని అని హిందూ శాస్త్రం ప్రకారం యోగ తంత్రవిద్యల ప్రకారం కాత్యాయనీ అజ్ఞా చక్రానికి అధిష్టాన దేవత అని అమ్మ వారిని పూజించే వారికి ఏకగ్రత పెరుగుతుందని శ్రీ హరి శర్మ తెలిపారు. వ్రతాన్ని ఆచరించిన వారికి కుద దోష నివారణ జరిగి వివాహాలు తొందరగా అవుతాయని ఇంటిలో కష్టాలు దుష్టశక్తుల ప్రభావాలు తొలగిపోతాయన్నారు. సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది.

## ఎల్.కోటలో సామూహిక కుంకుమ పూజలు



**లక్కవరపు కోట సెప్టెంబర్25 (మేజర్ న్యూస్) :** లక్కవరపు కోట మండల కేంద్రంలోని శ్రీ సీతారామాలయంలో జరుగుతున్న జై శ్రీదేవి నవరాత్రి అలాగే శ్రీ వెంకటేశ్వర దివ్యోత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారిని కాత్యాయనీ దేవిగా అలంకరించి మహిళలు వేదపండితులు అక్క జ్యోతుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాత్యాయని అమ్మవారి వ్రత విశేషాలను శ్రీహరిశర్మ భక్తులకు వివరించారు శుక్రవారం అమ్మ వారికి గాజులతో అలంకరించడం జరుగుతుంది అని శ్రీహరి శర్మ తెలిపారు.

## నూతన కలెక్టర్కు ఛాన్సలర్ అభినందనలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** ఇటీవల నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.రామసుందర్ రెడ్డిని సెంచూరియన్ విశ్వ విద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి గురువారం సాయంత్రం కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయానికి ఆయనకు ఆహ్వానం పలకడంతోపాటు అక్కడ అమలు చేస్తోన్న కోర్సుల గురించి వివరించారు.

# ఏక్ దిన్,ఏక్ సాత్,ఏక్ ఘంటా కార్యక్రమంలో పాలుపంచుకోవాలి

**- పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు**

**పలాస, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్:** ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ ఘంటా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు కోరారు."స్వచ్ఛతా హి సేవ" స్వచ్ఛ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఒక రోజు– ఒకే సారి – ఒక గంట శ్రమదాన్ సేవా కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి ఒక రోజు – ఒకే సారి – ఒక గంట నినాదంతో కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు సచివాలయ సిబ్బంది తో కలిసి కమిషనర్ రామారావు గురువారం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.మొగలిపాడు సచివాలయం పరిధిలో ప్రధాన కూడలి వద్ద,కాశీబుగ్గ పాత బస్టాండ్ ఆవరణలో నూ మరియు అన్ని సచివాలయంల పరిధిలో గల వార్డుల లోనూ ప్రజలు,ప్రజాప్రతినిధులు,సచివాలయ ఉద్యోగులు భాగస్వామ్యంతో శ్రమదాన




సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కమిషనర్ రామారావు తెలిపారు.అన్ని సచివాలయ కార్యాలయాల్లో,మున్సిపల్ కార్యాలయం లోనూ కార్యాలయ సిబ్బంది శ్రమదానంతో పరిశుభ్రతను పాటించడం జరిగిందని కమిషనర్ రామారావు తెలిపారు.




# బాలకృష్ణ సంస్కారం బయటపడింది..

**- వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్**

**నరసన్నపేట, సెప్టెంబర్ 25, మేజర్న్యూస్:** తెలుగుదేశం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిపై చేసిన 'సైకో గాడు' అనే వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన



ఒక ప్రకటన విడుదల చేస్తూ "ప్రజా సేవకుడిగా, ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని ఉద్దేశించి అసెంబ్లీ వేదికగా బాలకృష్ణ ఉపయోగించిన భాష, సంస్కారం చూస్తే ఆయన స్థాయి ఏంటో మరోసారి ప్రజలకు అర్థమైంది. నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన ఒక సీనియర్ నటుడు, ఎమ్మెల్యే ఇంతటి నీచమైన పదజాలాన్ని ఉపయోగించడం బాధాకరం. ఈ వ్యాఖ్యలు బాలకృష్ణ వ్యక్తిత్వ లోపాన్ని, టీడీపీ నాయకత్వం యొక్క నిరాశను, దిగజారుడుతనాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి." అని కృష్ణదాస్ మండిపడ్డారు. బాలకృష్ణ అవాస్తవాలు మాట్లాడుతున్నారు సినీ ప్రముఖులను తాడేపల్లికి పిలిచి ముఖ్యమంత్రి అవమానించారనడం కేవలం అవాస్తవం. అసలు ఆ సమావేశంలో ఏం జరిగిందో కూడా తెలియకుండా, అక్కడ లేని విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించడం సభను తప్పుదోవ పట్టించడమే అవుతుంది. బాలకృష్ణ సొంత అవగాహనతో కాకుండా, టీడీపీ అధినేత రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివినట్లుగా ఉంది. జగన్ గారు ఎప్పుడూ సినీ పరిశ్రమకు మద్దతుగానే నిలిచారు, వారి సమస్యలను పరిష్కరించారు. సినిమాటోగ్రఫీ మంత్రిని పంపడం అనేది కేవలం పాలనాపరమైన అంశం. అనవసరంగా రాద్ధాంతం చేయాలని చూడడం బాలకృష్ణకు తగదని ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన తమ నాయకుడుపై ఇటువంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసే బదులు, నారా చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేస్తుందో చెప్పాలి. సంస్కారం లేని ఈ వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు, సినీ అభిమానులు గమనిస్తున్నారని గుర్తించాలి. ఇప్పటికైనా బాలకృష్ణ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, మా నాయకుడికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు.

# నగరంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**- ప్రతీ కాలువల్లో ఉన్న పూడికలను తొలగించాలి**

**- మన ఆరోగ్యం మన చేతుల్లోనే**

**- నగరాన్ని శుభ్రంగా ఉంచుదాం**



**శ్రీకాకుళం, సెప్టెంబర్, 25 మేజర్న్యూస్:** నగరాన్ని శుభ్రంగా, సుందరంగా ఉంచుకుందామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నగరంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా చాపరం-2 సచివాలయం పరిధిలో డిసిసిబి కాలనీలో ప్రతీ వీధిని, రామగెడ్డ నుండి డిసిసిబి కాలనీలోని అంతటిని ప్రధానంగా కాలువలను ఆయన పరిశీలించారు. రామగెడ్డలో ఉన్న గుర్రపు డెక్కను తీసివేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ కాలవ వద్ద ఉన్న పూడికలను తీయించారు. పియస్ఎన్ స్కూల్ పరిధిలో ఉన్న కాలువలను, పియస్ఎన్ స్కూల్ నుండి రైతు బజార్ కూడలి, మాధవ్ మోటారు జంక్షన్, డే అండ్ నైట్ సిగ్నల్ వరకు కాలులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలుల్లోను, కాలువలకు బయట పేరుకుపోయి ఉన్న మట్టిని ఆయన దగ్గరుండి తీయించారు. కాలువల్లో మట్టి పేరుకుపోవటంతో వర్షం పడిన సమయంలో వర్షం నీరు రోడ్డు పైకి వస్తుందన్నారు. కాలువల్లో చెత్తవేయెద్దని చెప్పారు. నగరంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కాలువలను శుభ్రంగా ఉంచుదామన్నారు. నగరాన్ని ఆహ్లాదకరంగా ఉంచడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చుని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పై దృష్టి సారించాలని కోరారు. అనంతరం డే అండ్ నైట్ వద్ద నిర్మిస్తున్న పింక్ టాయిలెట్ ను ఆయన పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, మున్సిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ సుధీర్, ఇతర మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం వర్గ కేంద్రంలో కోల్డ్

**- స్టోరేజ్ ఏర్పాటు చేయండి**

**- లివ్యవసాయ శాఖ మంత్రి అచ్చె న్నాయుడు ఎమ్మెల్యే మామిడి విజ్ఞప్తి**

**కొత్తూరు, సెప్టెంబర్ 25, మేజర్న్యూస్:** నియోజకవర్గం కేంద్రంలో రైతులు పండించేవ్యవసాయ ఉత్పత్తులు,ఆహార పదార్థాలు నిల్వచేసికొనుటకు కోల్డ్ స్టోరోజ్ (సీతల గిడ్డంగి)మంజూరు చేయాలని విజయవాడ లోని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కార్యాలయం లో ఎమ్మెల్యే మామిడి గోవింద రావు తన అనుచరులు తో కలసి వినతి పత్రం అందజేశారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు





వలన రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధర లభించ నప్పుడు వాటిని కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ చేసుకొని, రైతుల ఉత్పత్తులకు ధర వచ్చేటప్పుడుకు వీలుకలుగు తుందని అన్నారు.మంత్రిని కలసిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, యల్ యన్ పేట మాజీ జడ్పిటిసి సభ్యులు శివ్వాల తెజేశ్వరరావు, ఒంద్రుజోల నివాసి సామాజిక వేత్త యం పి హెచ్ డవలపర్స్ బామిడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి బాలింత మృతి!

## మృతురాలి డెడ్ బాడీ తో రహదారిపై బైఠాయించిన గ్రామస్తులు

**ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్ 25, మేజర్న్యూస్:** మండలంలోని స్కాట్ పేట గ్రామానికి చెందిన వేములవాడ లోచన (21) అనే బాలింత వైద్యుల నిర్లక్ష్యం వలన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు గురువారం స్కాట్ పేట జంక్షన్ వద్ద ఏబీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం టెక్కలి మండలం బన్నువాడ గ్రామానికి చెందిన వేములవాడ ఉదయ్ కుమార్ తో మూడేళ్ల క్రితం తొగరాపు లోచనకు వివాహం జరిగిందని, వీరికి ఒకటో సంతానం ఒక అబ్బాయి కలుగగా, రెండో సంతానము నెలలు పూర్తి అవడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి ఈనెల 22 వ తేదీన జాయిన్ అవ్వడం జరిగిందని, 23 వ తేదీన లోచనకు ఇంకా పురిటి నొప్పులు రాలేదని అక్కడ వైద్యులు పెద్ద ఆపరేషన్ చేయడంతో ఒక పాపకి జన్మనిచ్చింది. జన్మనిచ్చిన పాప ఆరోగ్యంగా ఉన్నప్పటికీ తల్లి లోచన పరిస్థితి విషమించడంతో అక్కడ వైద్యులు విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. తల్లి లోచనకు అంబులెన్స్ లో కేజీ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు నిర్ధారణలో లోచన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఏమి తోచక మృతి చెందిన లోచనకు తమ గ్రామానికి అంబులెన్స్ లో తీసుకువచ్చారు. ఏది ఏమైనా రిమ్స్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వలన వైద్యం వికటించి తన మునుమరాలు మృతి చెందిందని లోచన అమ్మమ్మ





ఎం. ఎండెమ్మ స్థానిక విలేకరుల వద్ద వాపోయింది. దీంతోగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతి చెందిన బాలింత లోచన డెడ్ బాడీ తో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు సుమారు మూడు గంటల సమయం వరకు స్కాట్ పేట జంక్షన్ వద్ద ఏబి రహదారిపై బయటాయించి రిమ్స్ వైద్యుల నిర్లక్ష్యం వలన లోచన మృతి చెందిందని నిరసన తెలిపారు. సంఘటన తెలుసుకున్న సరుబుజ్జిలి పోలీసు వారు అక్కడికి చేరుకొని వాహనాల వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడి నచ్చ చెప్పడంతో, కుటుంబ సభ్యులు మృతురాలి దహన సంస్కారాలు చేసుకున్నారని గ్రామస్తులు తెలిపారు.

## పోర్ట్ ఆధ్వర్యంలో "ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాథ్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

2024-25 సంవత్సరానికి స్వచ్ఛత పఖ్వాడ అవార్డ్‌లో దేశంలో 1వ స్థానాన్ని సాధించిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, స్వచ్ఛత పఖ్వాడ 2025 కార్యక్రమాలను ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తోంది. ఈ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా, పోర్ట్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతపై అవగాహన కల్పించడం, శుభ్రత అలవాట్లను అలవరచుకోవడం, సరైన వ్యర్థ నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం కోసం పోర్ట్ పలు కార్యక్రమాలను రూపొందించింది. పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్వేస్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు, పోర్ట్ లో "ఏక్ దిన్ %-% ఏక్ గంటా %-% ఏక్ సాథ్" కార్యక్రమాన్ని గురువారం ఉదయం 8.00 గంటల నుండి 9.00 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సాలిగ్రామపురంలో నిర్వహించింది. "ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాథ్" కార్యక్రమం, స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శుభ్రతా ఉద్యమం. ఈ కార్యక్రమం ద్వారా దైనందిన జీవితంలో శుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు, పౌరులు అందరూ చురుకైన పాత్ర పోషించేలా ప్రోత్సహించడం సమాజం మొత్తం కలిసి శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రేరణ ఇస్తోంది. ఈ కార్యక్రమంలో దుర్గేష్ కుమార్ దూబే డిప్యూటీ చైర్‌పర్సన్, విభాగాధిపతులు, మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**ఆరిలోవ, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** జీవిఎంసీ, 11వ వార్డు, 18వ నెంబర్ సచివాలయం పరిధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రత పరిశుభ్రంపై అవగాహన తదితర అంశాలపై శానిటేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొని గవర్నమెంట్ హాస్పటల్ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11వ టిడిపి ఇన్చార్జ్ రాగ అచ్యుత రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, సబ్బవరపు. అప్పలనాయుడు, పాచిపాల. శ్రీను, అప్పారావు, కుందూరి. కృష్ణ, కొల్లి ఎర్రజీ అలాగే 11 మంది సానిటరీ ఇన్స్పెక్టర్ బంగారు రాజు , మేస్త్రి శ్రీను, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఏక్ దిన్- ఏక్ గంట -ఏక్ సాత్ కార్యక్రమం



**పద్మనాభం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పద్మనాభం గోస్తని విద్యాపీఠ్ హై స్కూల్ పక్కన సంత వద్ద గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ కంటుబోతు రాంబాబు మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల ద్వారా అన్ని గ్రామాలను పచ్చదనం, పరిశుభ్రత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడం కోసం అందరూ సంకల్పించాలన్నారు. వారంలోని ఒక్కరోజులో ఒక గంట గ్రామం పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు పాల్గొని సేవా కార్యక్రమం చేపట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా స్కూల్ కి ఆనుకొని ఉన్న సంత వద్ద చెత్తా, చెదారం, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ సుంకర గిరిబాబు, జడ్పిటిసి మాజీ సభ్యుడు కసిరెడ్డి దామోదర్ రావు, తెలుగుదేశం నాయకులు కంటుబోతు ఎర్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



**విశాఖపట్నం, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** నగర పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ 18వ వార్డు అప్పు ఘర్ వద్ద స్వచ్ఛత హి సేవ - 2025 లో భాగంగా ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ 2025 తో సమన్వయం చేసుకొని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛత పఖ్వాడ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నేడు ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. నగర పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిరోజు ప్రతి ఒక్కరూ ఒక గంట తమ ఇల్లు తో పాటు తమ పరిసరాలు పరిశుభ్రతకు సమయం కేటాయించి శ్రమదానం చేసేందుకు కృషి చేయాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో నివాసిత సంక్షేమ సంఘాలు, యువత, ఎన్జీవోస్ భాగస్వాములై ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలలో చైతన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి వ్యర్థాలను వేరుచేసి తమ ఇంటి వద్దకు వచ్చే క్లాప్ వాహనాలకు అందించాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం జీవిఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, వారు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించాలని తెలిపారు. ప్రజలు తమ ఇంటి వ్యర్థాలను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని తెలిపారు. తదుపరి జీవిఎంసీ ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో నగర ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని పారిశుద్ధ్య నిర్వహణకు, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని తెలిపారు. ప్రజల సహకారం లేనిదే పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఉన్నా నగరం పరిశుభ్రత చెందదని అందుకు ప్రజలు తమ వ్యర్థాలను డస్ట్ బిన్ లేదా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ పునర్వ్యవస్థీకరణపై సమీక్ష



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖపట్నం నగరపాలక పరిధిలోని ప్రస్తుత జోన్ల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఆయన ఛాంబర్ లో జీవీఎంసీ విభాగాధిపతులతో జోనల్ పునర్వ్యవస్థీకరణ కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతం ఉన్న జోన్ల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రస్తుతం ఉన్న 8 జోన్లను 10 జోన్లుగా ఏర్పాటు చేస్తూ అనుమతిని ఇచ్చిందన్నారు.

**జివిఎంసి క్రొత్త జోన్ల వివరాలు:**

భీమునిపట్నం జోన్ - వార్డులు: 1, 2, 3, 4 - మొత్తం 4 వార్డులు - 58.884 చ.కి.మీలు, మధురవాడ జోన్ - వార్డులు: 5, 6, 7, 8, 98 - మొత్తం 5 వార్డులు - 95.668 చ.కి.మీ లు, ఈస్ట్ జోన్ - వార్డులు: 9, 10, 11, 12, 13, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 28 - మొత్తం 15 వార్డులు - 48.527 చ.కి.మీ లు, నార్త్ జోన్ - వార్డులు: 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55 - మొత్తం 17 వార్డులు - 19.928 చ.కి.మీలు, సౌత్ జోన్ - వార్డులు: 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41 - మొత్తం 13 వార్డులు - 9.698 చ.కి.మీలు, వెస్ట్ జోన్ - వార్డులు: 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92 - మొత్తం 14 వార్డులు - 72.937 చ.కి.మీలు, పెందుర్తి జోన్ - వార్డులు: 88, 93, 94, 95, 96, 97 - మొత్తం 6 వార్డులు - 75.038 చ.కి.మీలు, గాజువాక జోన్ - వార్డులు: 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, 87 - మొత్తం 15 వార్డులు - 108.115 చ.కి.మీలు, అగనంపూడి జోన్ - వార్డులు: 77, 78, 79, 85 - మొత్తం 4 వార్డులు - 102.830 చ.కి.మీలు, అనకాపల్లి జోన్ - వార్డులు: 80, 81, 82, 83, 84 - మొత్తం 5 వార్డులు - 41.079 చ.కి.మీలు గా విభజించడం జరిగిందని తెలిపారు.

నూతనంగా ఏర్పడిన జోన్లకు కావలసిన కార్యాలయాలకు అవసరమగు ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు అందుకు తగిన అధికారులను, సిబ్బందిని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జీవిఎంసీ ఉన్నతాధికారులను కమిషనరు ఆదేశించారు.

## విశ్వవిద్యాలయం లో ఉద్రిక్తత..!

**విశాఖ సిటీ, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ యాజమాన్యం వైఖరి వల్ల అక్కడ చదివే విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్నిట నిర్లక్ష్య ధోరణి కనిపిస్తూ ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గత విసి సమయంలో కూడా అవే విమర్శలు,

అవే ఆరోపణలు వచ్చాయి. నేడు కూటమి ప్రభుత్వం ఏరి కోరి మరి కొత్త వీసీని ఆంధ్ర యూనివర్సిటీ కి నియమించింది. కొత్త విసి వచ్చినప్పటికీ కూడా ఇక్కడ పరిస్థితులు మారలేదు. యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల నేడు ఒక విద్యార్థి ప్రాణాలు వదలాల్సి వచ్చింది. దీంతో యూనివర్సిటీ నిర్వహణ లోపం కొట్టొచ్చినట్లు తెలుస్తుంది. విద్యార్థులకు సరైన సౌకర్యాలు గాని, మెరుగైన సదుపాయాలు కానీ లేకపోవడంతో ఇక్కడ విద్యార్థుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. శాతవాహన హాస్టల్లో ఉంటున్న బిఈడి విద్యార్థి వి.వెంకట సాయి మణికంఠ గురువారం తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గుండెపోటుతో వెంటనే అతను ఉన్నచోటనే కుప్పకూలిపోయాడు.గమనించిన తోటి విద్యార్థులు ఆయనను పైకి లేపారు. తనకు ఆక్సిజన్ అందటం లేదని వెంటనే ఆక్సిజన్ అందించాలని కోరినట్లు తోటి విద్యార్థులు చెప్పారు. ఏయూ డిస్పెన్సరీకి ఫోన్ చేయగా అంబులెన్స్ వచ్చిందని విద్యార్థులు తెలిపారు. అయితే అంబులెన్స్లో ఆక్సిజన్ లేదని డ్రైవర్ తప్ప ఇతర సిబ్బంది ఎవరూ లేరని పేర్కొన్నారు. డిస్పెన్సరీలో ఆక్సిజన్ లేక కేజీహెచ్ కి వైద్యులు రిఫర్ చేయడంతో అదే అంబులెన్స్ లో కేజీహెచ్కి తరలించినట్లు చెప్పారు. అప్పటికే అతను మరణించినట్లు కేజీహెచ్ వైద్యులు తెలియజేశారని పేర్కొన్నారు.

**విద్యార్థుల ఆందోళన...**

ఈఘటనపై విద్యార్థులు ఏయూ మెయిన్ గేటు వద్ద ఆందోళన చేపట్టారు.విద్యార్థి మణికంఠ చనిపోవడానికి ఏయూ యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఏయూ డిస్పెన్సరీలో మందులు ఆక్సిజన్ వంటివి అందుబాటులో లేకపోవడం వల్ల నేడు ఒక విద్యార్థి మృతి చెందవలసి వచ్చిందని ఆవేదన చెందారు. ఇక్కడ ఉంటున్న హాస్టల్లో వందల మంది విద్యార్థులు ఉంటున్నారని వారికి అనారోగ్య సమస్యలు వస్తే సరైన చికిత్స అందించేందుకు ఇక్కడ డిస్పెన్సరీలో సరైన మందులు అందుబాటులో లేకపోవడం విచారకరమని అన్నారు. తమ తోటి విద్యార్థి అనారోగ్యానికి గురై మృతి చెందడం తమను కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**వీసీ జీపీ రాజశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ తక్షణమే రాజీనామా చేయాలి..**

ఈ పరిణామాలపై బాధ్యత వహిస్తూ వీసీ జీపీ రాజశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ తక్షణమే రాజీనామా చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.ఏయూలో గుండెపోటుతో బీఈడ్ విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసినప్పటికీ ఏయూ యాజమాన్యం పెద్దగా స్పందించలేదని మండిపడ్డారు. బిఈడి విద్యార్థి మణికంఠ ఏయూ డిస్పెన్సరీలో సరైన వైద్య సదుపాయాలు లేకే మృతి చెందాడని ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల డిమాండ్ చేశారు. ఏయూలో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో విద్యార్థులతో వీసీ రాజశేఖర్ చర్చలు జరిపి పరిస్థితిని సద్దుమణిగేలా చేయడానికి తన ప్రయత్నాలు చేశారు.

# జిల్లా ప్రజా పరిషత్‌లో స్వచ్ఛతా హి సేవ

**విశాఖ సిటీ, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** ఏక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్ నినాదంతో భాగంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం గురువారం విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో అధికారులు నిర్వహించారు. పంచాయితీ రాజ్ మరియు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, విజయవాడ కమిషనర్ ఆదేశాలతో ఉదయం 8.00 గంటలనుండి 9.00 గంటల వరకు ప్రాంగణంలో శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ విశాఖపట్నం ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె. రాజకుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని 39 మండలాలలో ఈ నెల నుండి వచ్చే నెల గాంధీ జయంతి వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాలు శుభ్రత ఉంటే ఆరోగ్యాంగా ఉంటామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అత్యంత స్వచ్ఛమైన దేశంగా మార్చాలని కలలు కంటున్నారని, ఆ కలను సాకారం చేయడంలో మనమంతా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనాధికారులు పి.వి.వి.యన్. మూర్తి, అమ్మాజి, రాజేశ్వరి, యం. నర్సింహమూర్తి, పి.వి. సతీష్, డి. మంజువాణి, రంగా, కార్యాలయ సిబ్బంది మరియు కర్మచారులు పాల్గొన్నారు.

# ఎల్ వి ప్రసాద్ వైద్యులుకు అరుదైన గౌరవం



**ఆరిలోవ, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** స్టాన్ ఫోర్డ్, ఎల్సెవియర్ యూనివర్సిటీలు సంయుక్తంగా ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన -2025 జాబితాలో ఎల్. వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు ఉత్తమ పరిశోధనలకు స్థానం సంపాదించుకున్నారని యాజమాన్య వర్గం సగర్వంగా ప్రకటించింది. 2025 సంవత్సరానికిగానూ 61 మంది భారతీయ నేత్రవైద్య శాస్త్రవేత్తలు వార్షిక ర్యాంకింగ్స్‌లో స్థానం సంపాదించుకోగా, వీరిలో 15 మంది . ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందినవారు కావటం విశేషం. ప్రతిష్టాత్మక 2025 స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితాలో ఎల్ వి ప్రసాద్ సంస్థ కు చెందిన ఏడుగురు శాస్త్రవేత్తలు జీవితకాల ర్యాంకింగ్, పదిహేను మంది శాస్త్రవేత్తలు 2025 వార్షిక ర్యాంకింగ్ లలో స్థానం పొందారు.ఈ జాబితా ప్రకారం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. గుళ్ళపల్లి ఎన్ రావు భారతదేశంలో నేత్రవైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్‌లో రెండవ స్థానంలో నిలిచారు. ఈ గుర్తింపుతో ఆయన భారతదేశంలో అత్యంత ప్రముఖ నేత్రవైద్య శాస్త్రవేత్తగా స్థానం పొందారు. ఆయనతోపాటు డా. గుళ్ళపల్లి ఎన్. రావ్, డా సావిత్రి శర్మ, ప్రొ బాలసుబ్రమణియన్ .డి, డా మహ్మద్ జావిద్ అలీ, డా ప్రశాంత్ గార్గ్, డా. తారాప్రసాద్ దాస్, డా స్వాతి కలికి ఏడుగురు పరిశోధకులు నేత్రవైద్య జీవితకాల ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించుకొని అరుదైన గౌరవం పొందారు.

# ఏపీఈపీడీసీఎల్ తో ఫ్లూయెంట్‌గ్రిడ్, సీసీఎఫ్ ఎం ఓ యూ

## - వేగవంతంగా ఎనర్జీ ట్రాన్సిషన్

**విశాఖపట్నం, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** విద్యుత్ రంగంలో ఆధునీకరణ, ఎనర్జీ ట్రాన్సిషన్ వేగవంతం దిశగా ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఒక కీలకమైన అడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఏర్పాటైన సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ కింద ఫ్లూయెంట్‌గ్రిడ్, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంస్థలు ఏపీఈపీడీసీఎల్ తో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ఎలక్ట్రాన్ వైబ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టనుంది. ఇందులో ఏపీఈపీడీసీఎల్ ముఖ్య భాగస్వామిగా వ్యవహరించనుంది. విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ ఆధునీకరణ, డీకార్బనైజేషన్ లక్ష్యంగా కొత్త స్టార్టప్‌లను గుర్తించడం, ప్రోత్సహించడం చేపడుతుంది. సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ లో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ గ్రిడ్ ల్యాబ్ లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను పరీక్షించి, మెరుగులు దిద్దుతుంది. యూనిజా, గ్రేయిల్ వంటి అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల సహాయంతో నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సంయుక్త పరిశోధన పత్రాల ప్రచురణకు తోడ్పడుతుంది. అదేవిధంగా విశాఖపట్నం ఎనర్జీ సమ్మిట్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లను నిర్వహిస్తూ, పరిశ్రమ నేతలు, స్టార్టప్‌లు, నిపుణుల ప్యానెల్ చర్చలు, ఉద్యోగ అండ్ నైపుణ్య మేళాలు ఏర్పాటు చేస్తుంది. ఫ్లూయెంట్‌గ్రిడ్ ఎంఓయు లో భాగంగా సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ లో




స్మార్ట్ గ్రిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పైలట్ ప్రాజెక్ట్‌గా స్థాపించనుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత యాక్టిలిజెన్స్ గ్రిడ్ మోడరనైజషన్ ప్లాట్ ఫామ్ ను వినియోగించి అంచనాలు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు నిర్వహణ, డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ రిసోర్స్ మేనేజ్మెంట్, రియల్‌టైమ్ డేటా యాక్సెస్‌కు ఏఐ అసిస్టెంట్ వంటి వినూత్న పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. విపత్తు నిర్వహణలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల గుర్తింపు, వాటికి అనుగుణంగా నెట్‌వర్క్ ను పటిష్టపరిచేందుకు సూచనలు అందిస్తుంది. ఈ సందర్భంగా ఏపీడీసీ ఎల్ సీఎండీ పృధ్వీ తేజ్ ఇమ్మడి మాట్లాడుతూ,"ఈ భాగస్వామ్య ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్ ను పునరుత్పాదక ఇంధన రంగంలో మరియు ఎనర్జీ ట్రాన్సిషన్ లో జాతీయస్థాయిలో ప్రముఖ పాత్ర పోషించేందుకు తొడ్పడతాయి" అని పేర్కొన్నారు. అలాగే సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ లో మరిన్ని సంస్థలను త్వరలోనే భాగస్వామ్యంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఆపరేషన్ లంగ్స్‌కు తాత్కాలిక బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

దసరా పండుగ సందర్భంగా ఆపరేషన్ లంగ్స్ 2.0 ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌కు తాత్కాలిక విరామం ఇస్తున్నట్టు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. విశాఖ అభివృద్ధి దిశగా జీవీఎంసీ పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 2.0 కొనసాగుతోందని, అయితే దసరా వేడుకల దృష్ట్యా ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆక్రమణదారులు స్వయంగా వారి ఆక్రమణలను తొలగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరంలో పలువురు వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలు పాటించకుండా టిఫిన్ సెంటర్లు, ఫుడ్ స్టాల్స్, తినుబండారాలు నడుపుతూ, ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నారని, హొటల్స్, రెస్టారెంట్లలో జీవీఎంసీ "షీ" టీమ్స్ ఇప్పటికే తనిఖీలు నిర్వహిస్తూ, ఆహార పదార్థాలలో కార్సినోజెన్స్ ఉన్నట్లు తేలడంతో చట్టపరమైన చర్యలు ప్రారంభించడం జరిగినదని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. ఇంకా, కొన్నిచోట్ల తొలగించిన ఆక్రమణల వద్ద మరలా వ్యాపారులు ఆక్రమణలను ప్రారంభించినట్లు గుర్తించామని, ఇలాంటి ఆక్రమణలను వెంటనే, స్వచ్ఛందంగా తొలగించాల్సిన అవసరం ఉందని జీవీఎంసీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం అర్హులైన వీధి విక్రయదారుల జీవనోపాధిని, సంక్షేమాన్ని కాపాడుతూ, వారి ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి, అలాగే నగరంలోని ఫుట్‌పాత్‌లు, రహదారులు, జంక్షన్లను అందంగా, ప్రజలకు మరియు వాహనదారులకు అనుకూలంగా మార్చేందుకు చేపడుతున్నామని తెలిపారు .వెండర్ జోన్లు ఏర్పాటు చేసి, అర్హులైన విక్రయదారులను గుర్తించి, నిర్దేశిత ప్రదేశాల్లో అవసరమైన అనుమతులతో వ్యాపారం చేయడానికి అవకాశం కల్పించబడుతుందని పేర్కొన్నారు.

# ధాన్యలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి లడ్డు పూజలు ఆలయ వేద పండితులు శాస్త్రోత్తముగా జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుక ున్నారు. ఉత్సవాల్లో భాగంగా శు క్రవారం కనక మహాలక్ష్మి అమ్మవారు ధైర్యలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన అధికారులు తెలిపారు. భక్తజనం..

# భీమిజోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద సి ఐ టీ యూ ధర్నా




**భీమిలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పిటల్ గోడకి ఆనుకొన బడ్డీ కొట్టుల నీ అక్రమంగా తొలగించడం పై భీమిజోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిరసన తెలియజేయడం జరిగింది! ఈ సందర్భంగా ధర్నా నీ ఉద్దేశిస్తూ సిఐటి యు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ గోడకి ఆనుకొని 56 కుటుంబాలు చిన్న చిన్న బడ్డీ కుట్లు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని అర్ధాంతరంగా వచ్చి అన్యాయంగా దుర్మార్గంగా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసులు సహాయంతో తొలగించడం జరిగింది ! ఇప్పుడు ఆ 56 కుటుంబాలు రోడ్డున పడ్డాయని గడువు కూడా ఇవ్వకుండా వేరే మార్గం చూపించకుండా నోటీసు ఇవ్వకుండాబలవంతంగా తొలగించడంతో ఆ కుటుంబాలని దిక్కుతోచని పరిస్థితిలో నిరసన తెలియజేయడం జరిగింది వాళ్లందరికీ మున్సిపాలిటీ వారు పన్ను విద్యుత్తు కరెంట్ కనెక్షన్ కూడా ఉన్నాయి! అసలు ఆ ప్లేసు జీవీఎంసీ ఆధీనంలోకి రాదని గతంలో ఆర్ ఎం బి నేషనల్ హైవే రోడ్డు అథారిటీ వారు నిర్ధారించినారు! కేంద్ర ప్రభుత్వం 2014 వీధివిక్రయాలు చట్ట ప్రకారం రోడ్డు సైడ్ ని ఇరువైపులా ఏదైనా దుకాణం కొట్టు తొలగించాలంటే నెల రోజులు ముందుగా నోటీసు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇవ్వాలి! రాష్ట్ర ప్రభుత్వం 137 151 జీవో ప్రకారంగా స్ట్రీట్ వెండింగ్ దారులందరినీ అవసరం అనుకుంటే వేరే చోటు ప్లేసు అకామిడేషన్ మార్గం చూపించి ఖాళీ చేయాలని జీవోలు చెబుతా ఉన్నాయి! ఇంత స్పష్టంగా చట్టాలు ఉంటే బలవంతంగా బడ్డీ కొట్టులు ఎలా తొలగిస్తారని అప్పలనాయుడు జీవీఎంసీ అధికారులని టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీశారు! నష్టపోయిన బాధితులు అందరికీ వేరేచోట ప్లేస్మెంట్ కల్పించాలని! లేదా ఎక్కడైతే తొలగించారో అదే ప్లేస్ లో తిరిగి అనుమతులు ఇవ్వాలని అలాగే తోపుడు బండ్ల వాళ్లకి గంపల వాళ్లకి వెండర్ జోన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని! సిఐటియుగా డిమాండ్ చేశారు! ఈ కార్యక్రమానికి భీమిలి మూడో వార్డు టిడిపి అధ్యక్షులు గంట నూకరాజు సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంల సిఐటియు మండల అధ్యక్షులు నేలతి రాము బడ్డ కొట్టులుసంఘం నుండి నర్సింగ్ రావు ప్రసాద్ రమణ రామునాయుడు కనకరాజు తదితరులు తోపుడు బండ్ల సంఘం నుండి ఇంటి రాంబాబు రూప దేవి తదితర పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# శాకాంబరి అమ్మవారుగా విజయ దుర్గాదేవి

**ఆరిలోవ, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13వ వార్డు దీనదయాళపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు తిధి చవితి గురువారం అమ్మవారు శ్రీ శాకాంబరి అమ్మవారు అవతారంలో విశేష అలంకరణతో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ, ఆలయ కమిటీ అధ్యక్షులు యల్లమిల్లి సురేష్, కార్యదర్శి ఖాదర్ భాషా, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు పర్యేక్షించారు.






## శ్రీ కోట దుర్గ అమ్మవారి సేవలో జిల్లా ఎస్పీ మాదవ రెడ్డి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ కోట దుర్గ అమ్మవారిని జిల్లా ఎస్పీ మాదవ రెడ్డి గురువారం సందర్శించుకున్నారు. జిల్లా ఎస్పీను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మి ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణధికారి వివి సూర్యనారాయణ జిల్లా ఎస్పీ కు అమ్మవారి చిత్ర పటం ను అందజేశారు. ఈ సందర్బంగా ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈయన తోపాటు డిఎస్పీ ఎం.రాంబాబు, సిఐ ప్రసాద రావు, ఎస్సై ప్రయెగా మూర్తి వున్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన జరగాలి



**పాచిపెంట,సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంత మైన సమాజ స్థాపన కోసం మనమంతా కృషి చేయాలని, అందుచేత ప్రతి ఇంట్లో మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలని అప్పుడే స్వస్త నారి స్వశక్తి పరివార అభియాన్ పథకం విజయవంతం అవుతుందని సాలూరు నియోజకవర్గం ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ డి.శివ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక వైద్య కేంద్రం వద్దపై కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. పేదలకు ఆరోగ్య భీమా పథకం కింద కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు విలువ చేసే ఆయుష్ కార్డులు పంపిణీ చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా పాచిపెంట ఎంపీపీ ప్రమీల, ఎంపీడీఓ పాత్రో,సిడిపిఓ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు తయారుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ ప్రదర్శించారు. ఏ ఏ రకాల వంటలు వంటలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటామో అక్కడికి వచ్చిన మహిళలకు వివరించారు.డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని కోరారు. వైద్య శిబిరానికి స్పెషలిస్టులను ఏర్పాటు చేశారు. గైనకాలజిస్ట్ పుష్ప కంటిపల్, డాక్టర్ రాజశేఖర్ ఆయుష్, డాక్టర్ రవిచంద్ర డాక్టర్ స్వర్ణలత తదితరులు వచ్చి గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు తనిఖీలు నిర్వహించారు.

# పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించాలి

### – వీడివీకెలు మరింత వృద్ధి చెందాలి – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం,సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ :** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతంపేట మండలం మండ గ్రామంలో అంగన్వాడీ, వీడివీకె కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన విద్యార్థుల హాజరుపట్టీతో పాటు స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు.



ఈ సందర్భంగా పిల్లలతో కాసేపు ఆటలు ఆడించారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని, వయసుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా చూసుకోవాలని అన్నారు. తక్కువ బరువు, ఎత్తు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధను తీసుకొని, ఆరోగ్యంగా ఉండేలా చూడాలని సూచించారు. పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, అనుమాన స్పదంగా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తొలుత అదే గ్రామంలోని వన్ ధన్ వికాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి మహిళలు తయారుచేసిన వస్తువులను, పరిశీలించారు. వీడివీకెలు మరింత వృద్ధి చెందాలని, గిరాకీ ఉన్న సామాగ్రిని తయారు చేసి విక్రయించడం ద్వారా అధిక లాభాలు పొంద వచ్చని కలెక్టర్ సూచించారు. వీడివీకేల సిబ్బందికి తగిన తర్ఫీదు ఇవ్వడం ద్వారా నాణ్యత గల సామాగ్రిని అందించేందుకు వీలుంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, ఐసీడిఎస్ పథక సంచాలకులు టి.కనకదుర్గ, సీడీపీఓ, గిరిజన సంక్షేమ శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాల్లో నాటు సారాపై దాడులు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ :** ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారాయా తయారీ కేంద్రాలపై ఒడిస్సా ఎక్సైజ్ పోలీసులతో సంయుక్త దాడులు. నవోదయం 2.0 కార్యక్రమంలో అమలులో భాగంగా బి.శ్రీనాథుడు పార్వతీ పురం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆదేశాల మేరకు ఎ.సంతోష్ ఎఇఎస్ ఆధ్వర్యం లో ఆంధ్రా ఒడిస్సా సరిహద్దులో గురువారం నాటు సారాయు తయారీ స్థావరాలు సందు బడి, తంబళ బాయ్, రేగులపాడు గ్రామాలలో ఒడిస్సా ఎక్సైజ్ శాఖ తో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారు నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 9,700 లీటర్ల పులిసిన బెల్లపు ఊట, రవాణా కు సిద్ధంగా ఉంచిన 730 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఒడిస్సా సరిహద్దు నుండి నాటుసారా రవాణా చేస్తున్న వారి పేర్లు, పూర్తి సమాచారం తమ వద్ద ఉందని తదుపరి దర్యాప్తు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారాపై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని తెలిపారు. నాటు సారాయా తయారీ రవాణా అమ్మకాలు చేసినట్టు సమాచారం తెలిస్తే ఫిర్యాదు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రోహిబిషన్&ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు ఫిర్యాదులు చేసేందుకు ఫోన్ నెంబర్ 6302936599 కి చేయాలని అన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వచ్ఛత హి సేవ

### ఎంపీడీవో జి.పైడితల్లి ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాల యం ఆవరణలో గురువారం మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలోని పిచ్చి మొక్క లను తొలగించడంతో పాటు పరిసరాలను పరిశు భ్రం చేసే కార్యక్రమమును చేపట్టారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సిబ్బంది పాండ్రంకి శ్రీనివాసరావు, నూకిరెడ్డి కులశేఖర్, బెంకిలి శ్రీనివాసరావు, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, గంట విజయ లక్ష్మి, అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలు



**మక్కువ, సెప్టెంబర్ 25, (మేజర్ న్యూస్) :** స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మక్కువలో పిఆర్పిఎఫ్ పలగాలి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ మేరకు మండల కేంద్రమైన మక్కువలో ఈ/98 సిఆర్పిఎఫ్ బెటాలియన్ కమాండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బలగాలు పురవీధుల్లో గురువారం పరిసరాలు శుభ్రం చేసి, పారిశుధ్య పనులు చేపట్టారు.

## ఘనంగా శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమాలు

### – శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు – భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### – పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్‌విఎల్ ఎన్.శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించారు. అదేవిధంగా ఈ హెూమాలు చేయించుకోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెర వేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులుచే శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈహెూమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతు లకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు. పూజా కార్యక్రమాల్లో పాల కొండ, వీరఘట్టం, పార్వతీపురం, రాయగడ, అంబకండి తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొ న్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. గురువారం సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.

# వైద్య శిబిరాల ద్వారా మహిళలకు ఆయురారోగ్యాలు



బాడంగి, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్) : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వస్తే నారీ-స్వశక్తి పరివార్ అభియాన్" పథకం ద్వారా మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకొని ఆయురారోగ్యాలు పొందాలని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ అన్నారు. గురువారం బాడంగి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవిస్తారు. అందువల్ల ఈ శిబిరాలను మహిళలు తప్పనిసరిగా వినియోగించుకోవాలి" అని సూచించారు. గ్రామ సర్పంచ్ కండి రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారువైద్య శిబిరంలో పిహెచ్‌సి వైద్య నిపుణులు మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. అదే విధంగా ఎంపిడిఓ కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత నివారణ, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై పలు సూచనలు చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఓ వరహాలమ్మ "సమతుల ఆహారం, పౌష్టికాహారం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుంది" అని తెలియజేశారు. చిన్నారులు గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన మంచి ఆహారపు అలవాట్లు పై అవగాహన కల్పించారు పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేసి అందరికీ అవగాహన కల్పించారు సాంప్రదాయబద్ధంగా సీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె గౌరమ్మ, హెచ్ వి నిర్మలాదేవి అంగన్వాడి వర్కర్స్ వైద్యులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి ద్వారా యువత మరికొందరికి ఉపాధి కల్పించాలి





పూసపాటిరేగ, మేజర్ న్యూస్: యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా వ్యాపార దృక్పథంతో స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని జనసేన నేత లోకం ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని కొవ్వాడ సమీపంలో డిఆర్టి ఫ్యామిలీ రెస్టారెంట్ ను జనసేన నేత ప్రసాద్ రావు బుధవారం లాడ్జింగ్ గా ప్రారంభించారు. పదేపదంగా రెస్టారెంట్ ప్రత్యేక గదులను నిన్న మరల తెదేపా మండల అధ్యక్షులు కడగల ఆనంద్, పూసపాటిరేగ మండల వైకాపా అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు వేర్వేరుగా ప్రారంభించగా ఈ కార్యక్రమంలో జనసేన నేత, స్థానిక సర్పంచ్ కోట్ల రఘు పాల్గొన్నారు. ఇదే ప్రాంగణంలో టీ స్టాల్ ను తెదేపా నాయకులు చిన్నంనాయుడు శంకర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నేత లోకం ప్రసాద్ మాట్లాడుతూ చదువుకున్న యువత తమ తెలివితేటలనే పెట్టుబడిగా పెట్టి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలన్నారు. యువత వ్యాపారంలో వివిధ రంగాల్లో ఏదో ఓ రంగాన్ని ఎంచుకొని వ్యాపార అభివృద్ధి కోసం కష్టపడితే వ్యాపారం అభివృద్ధి చెందడమే కాకుండా మరికొందరికి వారే ఉపాధి కల్పించిన వారు అవుతారన్నారు. బి ఆర్ టి ఫ్యామిలీ రెస్టారెంట్ క్వాలిటీ , క్వాంటిటీలో రాజీ పడకుండా వృశ్చికరా ఆహారాలను అందించినప్పుడే వ్యాపారం మరింత పురోభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని ప్రసాద్ వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కారాడ గ్రామంలో ఇండ్-గ్యాప్ పొలంబడి



బొబ్బిలి, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ : మండలంలోని కారాడ గ్రామంలో ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. ఈ పొలంబడి కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గురించి వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ మాట్లాడుతూ అధిక రసాయనిరువులు పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. అదే విధంగా ఈ పొలంబడి కార్యక్రమంలో నిర్వహించే రైతులు ఉత్పత్తి చేసే ఉత్పాదకాలకు గ్యాప్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ సర్టిఫికేషన్ వలన రైతులకు వారు పండించే ఉత్పత్తులను మద్దతు ధర కంటే అధికంగా అమ్ముకోవడానికి ఓపెన్ మార్కెట్లో విసులుబాటు కలుగుతుంది. ఈ కార్యక్రమంలో ఈరోజు రసాయన ఎరువులు ప్రత్యామ్నాయం అదే విధంగా ఎరువులు యజమాన్యం పురుగుమందులు వంటి వాటిపై వివరంగా అవగాహన కల్పించడం జరిగినది. ప్రస్తుత రసాయన ఎరువులతో పాటుగా వాటి మోతాదును తగ్గించుకొని జీవ ఎరువులను ఏ విధంగా వాడాలి అని ఫాస్ఫరస్ సాల్యుబుల్ బ్యాక్టీరియా మరియు పొటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియా వంటి జీవ ఎరువులు పై అవగాహన కల్పిస్తూ రైతులకు ఉచితంగా పొలంబడి రైతులకు వాటిని అందించడం జరిగినది. ఇవి రసాయన ఎరువులు బదులుగా పంటల మీద వాడడం తగ్గించుకుంటూ రసాయన రహిత ఉత్పాదకాలు తయారు చేయడంలో ఉపయోగపడతాయని రైతులకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొలంబడి రైతులు వ్యవసాయ సహాయకరాలు ఐశ్వర్య మరియు వ్యవసాయ విస్తరణాధికారి సంతోషి పాల్గొనడం జరిగింది.

# స్వామివారి దర్శనం.. ఆధ్యాత్మిక వైభోగం : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

భోగాపురం, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని అప్పుడే మనం చేసే ప్రతి పనిలోనూ భగవంతుని తోడు మిళితమై ఉంటుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటన లో భాగంగా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని బంగార్రాజు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం చేయించి వేద



పారాయణం చేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా బంగార్రాజు గారు మాట్లాడుతూ స్వామివారి దర్శనం ఎంతో ఆనందంగా ఉందని అన్న సంతర్పణ కార్యక్రమానికి తమ వంతు సాయం అందించడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల నరసింహరావు, ఎఎంసి చైర్మన్ కేత లక్ష్మి, గురాన చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహికంగా పలుపత్ర ద్రావణం తయారీ




బొబ్బిలి, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్) : బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలో గల జగన్నాధపురంగ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ పి. సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో ఐ సి ఆర్ పి లు రైతులు, ఎస్ హెచ్ జి మహిళలతో కలిసి సామూహికంగా 400 లీటర్ల పలుపత్ర ద్రావణం తయారు చేశారు. ఈ ద్రావణం అన్ని రకాల పంటలకు పురుగులు, తెగుళ్ల నియంత్రణతో పాటు పంటల మెరుగైన ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరమని సిబ్బంది వివరించారు. ఎకరాకు 30 లీటర్ల చొప్పున ఈ ద్రావణాన్ని పిచికారి చేయాలని, తద్వారా రైతుల వ్యవసాయ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అలాగే, ఈ ద్రావణాన్ని డ్రోన్ల ద్వారా కూడా సమర్థవంతంగా పిచికారి చేయవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు సునీత, శ్రీరాములు, మహిళా రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



నెల్లిమర్ల, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రామకృష్ణ రాజు వెల్లడించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో గురువారం పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తుల వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

# కాత్యాయిని రూపంలో కాళికాదేవి అమ్మవారు





పూసపాటిరేగ, సెప్టెంబరు 25, మేజర్ న్యూస్: మండలంలోని శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక భక్తి శ్రద్ధలతో కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని పుముల ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న కాళికాదేవి ఆలయంలో అమ్మవారికి నాలుగో రోజు సందర్భంగా కాత్యాయని రూపంలో కాళికాదేవి నిజరూప దర్శనం భక్తులకు లభించింది. అమ్మవారిని వివిధ పుష్పాలతో పాటు తులసి దళాలతో అలంకరించారు అమ్మవారికి పంచామృత అభిషేకాలతో పాటు దేవి ఖడ్గమాల, కుంకుమ పూజలను నిర్వహించారు. లోక్ శాంతి కళ్యాణార్థం ప్రత్యేక హెూదాలను ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదరావు, కామేశ్వర శర్మ నిర్వహించి, భక్తులతో తీర్థప్రసాదాలను అందజేశారు పూసపాటిరాగా శ్రీ దుర్గా దేవి ఆలయంలో కూడా అమ్మవారికి సామూహిక కుంకుమార్చనతోపాటు దేవి ఖడ్గమాలలో నిర్వహించారు. చోడమగ్రహారంలో కూడా భవాని భక్తుల పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదాలతో పాటు కుంకుమ పూజలను నిర్వహించారు. పేరాపురం దేవి పీఠం ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలతో పాటు కాత్యాయని రూపంలో దుర్గమ్మకు ప్రత్యేక అలంకరణను నిర్వహించి లలితా సహస్రనామాలతో పాటు దేవి ఖడ్గ పూజలను నిర్వహించారు. కొప్పర్ల భవాని పీఠం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు కుంకుమ పూజలను నిర్వహించారు.

## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

**– భోగాపురం ఎంపీడీవో స్వరూపారాణి**




**భోగాపురం, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది సమయ పాలన విషయంలో నేను ఖచ్చితంగా ఉంటానని, ఉదయం 10 గంటలకే సచివాలయాలు తెరవాలని భోగాపురం ఎంపీడీవో డి.డి.స్వరూపారాణి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మండల పరిషత్ కార్యాలయావరణలో నిర్వ హించిన సమావేశంలో పలు అంశాలపై కార్యదర్శులకు సూచించారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్య సమస్య వేధిస్తుందని, దీనివల్లనే ప్రజలు రోగాల బారిన పడి, తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని గుర్తు చేశారు. ఇలా కాకుండా ఎప్పటికప్పుడు ఈ సమస్యతో పాటు తాగునీటి సమస్యను అధిగమించేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువు సంరక్షణపై అధికారుల చర్యలు

**– రెండోసారి పెట్టిన బోర్డు ఉంటుందా.. ఊడుతుందా?**

**– అప్పలరాజు చెరువుపై వీడని సందిగ్ధత**



**భోగాపురం, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలోని భూ కబ్జాదారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. గత రెండు రోజుల క్రితం నారు పేట జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న అప్పలరాజు చెరువు సుమారు ఎకరానికి పైగా చెరువును పూడ్చి మట్టితో లెవెలింగ్ చేసిన పరిస్థితిపై పత్రికల్లో వరుస కథనాలు వచ్చాయి. దీంతో రెవిన్యూ యంత్రాంగం చెరువు సంరక్షణలో భాగంగా తాసిల్దార్ రవణమ్మ ఆదేశాల మేరకు అక్కడ ఇది ప్రభుత్వ భూమి ఆక్రమణదారులు శిక్షార్హులు అనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే గత ఏడాది క్రితం కూడా ఇలాంటి పరిస్థితి చోటు చేసుకోవడంతో అప్పుడు పెట్టిన బోర్డులు ఏమయ్యాయి అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా బోర్డులు పెట్టడమే కాకుండా చెరువులో వేసిన మట్టినంత తీయించి యధావిధిగా చెరువులా చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఆర్ఐ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సంబంధిత పంచాయతీ అధికారులకు చెరువు సంరక్షణ బాధ్యతలను అప్పగించినట్లు ఆయన చెప్పారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



**విజయనగరం కార్పొ రేషన్ సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఉత్సవ్‌లో భాగంగా ఈరోజు పారిశుద్ధ్య విధా నంలో మెరుగైన పని తీరును కనపరిచిన 12 మంది ప్రజారోగ్య సిబ్బం దిని జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి సత్కరించారు. ప్రతిరోజు వీధులలో సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి చేస్తున్న ప్రజారోగ్య సిబ్బందిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన సిబ్బంది మరింత మెరుగైన పారిశుద్ధ్య విధానానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి దుశ్శాలువతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. దీంతో ప్రజారోగ్య సిబ్బందిలో ఆనందం వ్యక్తం అయింది. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్‌కు పకడ్బంధీగా ఏర్పాట్లు.. వినూత్నంగా పుష్ప ప్రదర్శన : కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబరు 25: మేజర్ న్యూస్ :** నగరంలో ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న అఖిల భారత డ్వాక్రా బజార్ (సరస్–2025)కి పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. సరస్, ఫల పుష్ప ప్రదర్శన కోసం స్థానిక మాన్సాస్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకులు ఇబ్బంది పడకుండా చూడాలని, ముఖ్యంగా వాహనాల పార్కింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ ఏటా నిర్వహిస్తున్నట్టుగానే ఈ ఏడాది కూడా సరస్ నిర్వహించాలని, డ్వాకా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువుల ప్రదర్శనలు, అమ్మకాలు సజావుగా జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

అదేవిధంగా ఇదే స్థలంలో ఏర్పాటు చేయనున్న ఫలపుష్ప ప్రదర్శన వినూత్నంగా నిర్వహించేలా చూడాలని సూచించారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న సరస్, పుష్ప ప్రదర్శనలను విజయవంతం చేయాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో డిఆర్‌డిఏ ఏపిడి కె.సావిత్రి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ఉద్యానశాఖ డిడి కె.చిట్టిబాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెల్లాపురంలో స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్.!



**మెరకముడిదాం సెప్టెంబరు 25 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలం చెల్లాపురంలో గురువారం స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంను డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డిలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు లో దాదాపు 146మంది కి తనిఖీ చేసి తగిన మందులు ఇవ్వడం జరిగినది. ఈ 146 మందిలో 12మంది కౌమరదశలో ఉన్న పిల్లలకు మరియు 134 మందికి మహిళలు కి వైద్యపరంగా తనిఖీ చేసి అవసరం అయిన మందులు ఇవ్వడం జరిగింది. కౌమరదశలో ఉన్న పిల్లల కు హెచ్ బి పరీక్షలు లు చేసి వైద్య పరమైన సలహాలు ఇవ్వడం జరిగింది. మరియు మహిళలకు పోషకహారం గురించి మరియు వ్యాధులు రాకుండా తీసువలసి న జాగ్రత్తలు గురించి వారికి తెలపడం జరిగింది. ఇతర ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలయ జేశారు. ఈకార్యక్రమం లో సర్పంచ్ శ్రీమతి ఆల్తి. లక్ష్మి నరసమ్మ, ఎంపీటీసీ పల్లి కృష్ణ మూర్తి నాయుడు, మరియు వైద్యాధికార్లు డాక్టర్ అజయ్ కుమార్, డాక్టరు అనిల్ రామ్ కుమార్ రెడ్డి మరియు. ఎంపి హెచ్ ఓ ఎ. మురళీ కృష్ణ, పి హెచ్ ఎన్ వి .రాధా బాయి, మరియు స్థానిక ఎంఎల్ హెచ్ పి టి. పావని, ఆశా కార్యకర్తలు,పిన్నింటి. జ్యోతి, బోనెల. పార్వతి, కొంకి. శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలు కర్రోతు. జయమ్మ, బోనెల.ఆది లక్ష్మీ, బెవర.లక్ష్మి, ఆరిపాక. సింహాచలం 104 సిబ్బంది పాల్గొన్నారు.

## బాల బాలికల శ్రేయస్సుకుపెద్దపీట జిల్లా ఎస్పీ దామోదర్



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ గోటేటి హిమబిందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో బాలల రక్షణ, సంక్షేమం, భద్రత అంశాలపై చర్చించారు. పోలీస్ విభాగం, బాలల సంక్షేమ కమిటీ సమన్వయంతో పిల్లల హక్కుల పరిరక్షణ, బాలలపై నేరాల నివారణ, అవసరమైన సహాయం సమయానుకూలంగా అందించేందుకు ఉమ్మడి గా కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్. ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ కూడా పాల్గొని ఫ్యామిలీ కౌన్సిలింగు ద్వారా కుటుంబ సమస్యలు, అభిప్రాయ బేదాలు, మనస్పర్థలు, గృహ హింస వంటి అంశాలలో వారికి మనో ధైర్యం కల్పించడానికి సమర్థవంతమైన కౌన్సిలింగ్ అవసరం గురించి చర్చించారు.

## "స్వస్త్ నారి ,సశక్త్ పరివార్ అభియాన్"



మెంటాడ( మేజర్ న్యూస్):– మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్థ నారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెంటాడ మండలం, పెద మేడపల్లి గ్రామ గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా మహిళలు, అంగన్వాడి సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలతో ఆరోగ్య సాక్షరతపై ప్రతిజ్ఞ చేయించారు.మహిళల ఆరోగ్యం ఎంత ముఖ్యమో, దాని ద్వారానే బలమైన కుటుంబాలు ఏర్పడతాయి. చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ తమ ఆరోగ్యానికి నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళలు ఉన్నప్పుడే బలమైన కుటుంబాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు, సేవలు అందించారు, ముఖ్యంగా అ సంక్రమిత వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వాటికోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అలాగే మహిళలకు ఎక్కువగా ప్రభావితం చేసే నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, డబ్బాసయ్య క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సరైన పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యుక్త వయసులో ఉన్న బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. సరైన ఆహారపు అలవాట్లపై సలహాలు, సూచనలు ఇచ్చారు. టీబీ వ్యాధిని గుర్తించడానికి పరీక్షలు చేశారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు వృద్ధులు ఆరోగ్య సమస్యల కోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద మేడపల్లి ఎంపిటిసి రెడ్డి ఎర్రి నాయుడు, వార్డ్ నెంబర్ బొడ్డు బుచ్చయ్య, పిహెచ్ఎన్ సీతాదేవి, సూపర్వైజర్, ఉదయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్, రవి, సుధా, మెడికల్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా స్వస్తే నారి స్వశక్తి పరివార్ అభియాన్

తెర్లాం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు జరుపుతున్న స్వ స్తే నారి స్వశక్తి పరివార్ అభియాన్ పథకం ద్వారా గురువారం చుక్క వలస సచివాలయ పరిధిలో అంగన్వాడి స్టాల్స్ ఆకట్టుకునేలా విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన మంచి ఆహారపు అలవాట్ల పైన పెరుమాలి సెక్టార్ సూపర్వైజర్ అపర్ణ అవగాహన కల్పించారు .అదేవిధంగా పౌష్టికాహారం పైన స్టాల్ ఏర్పాటు చేసి వివిధ రకాల ఆకుకూరలు తినుబండారాలు ఏర్పాటు చేసి మహిళలకు తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా



గర్భిణీలు కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్య కరంగా ఉండాలంటే ఆహార నియమాలు పాటించి పలు రకాల పోషక విలువలు కలిగిన పదార్థాలనే సేవించాలన్నారు . పోషకాహార లోకమైతే పుట్టబోయే బిడ్డ బలహీనంగా రక్తహీనతతో జన్మించకు తప్పదని అందుకు ముందు జాగ్రత్తలుగా పోషకాహార సేవించాలని మరల ఆమె సూచించారు. అదేవిధంగా ఎక్కువగా గుడ్లు పాలు తీసుకొని బిడ్డకు మంచి బలమైన ఆహారం తీసుకునే విధంగా చూడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వారితో పాటు పాములవలస చుక్క వలస వి. చిన్నయ్యపేట అంగన్వాడి కార్యకర్తలు అమరపు సుజాత లక్ష్మి కాంతమ్మ రాజేశ్వరి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈ గ్రామాలకు పవర్ కట్




**నెల్లిమర్ల, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ విభాగం ఈఈ త్రినాథరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లైన్లలో నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా నెల్లిమర్ల, రామతీర్థం సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

## వరల్డ్ ఫార్మా విద్యార్థులు ర్యాలీ.. జెండా ఊపి ప్రారంభించిన తూముల

**బొబ్బిలి, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** ఫార్మా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ (ఎఫ్ఐపి) వాళ్ళు ప్రకారం ప్రతి సంవత్సరం వరల్డ్ఓ ఫార్మసిస్ట్ డే సెప్టెంబర్ 25న జరుపుకుంటాము. దీన్ని పురస్కరించుకొని భాస్కరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, కోమటిపల్లి, బొబ్బిలి చైర్మన్ తూమల భాస్కరరావు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు రైల్వే స్టేషన్ రోడ్ నుండి వేణుగోపాల్ స్వామి గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం తాలూకా అవశ్యకతని వివరించి మందులు వాడకం పై అవగాహన కల్పించి, ఏ మోతాదులో మందులు వేసుకోవాలి, మందులు తయారీలో ఫార్మసిస్టులు తాలూకా ప్రాముఖ్యతని, నాణ్యత విషయంలో గానీ ఫార్మసిస్టులు ముఖ్యపాత్ర పోషిస్తారని అలాగే పేషెంట్స్ ఆరోగ్య పై అవగాహన కల్పించడంలో గాని ముందుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ అయిన




డా.కొణతాల రాజేష్, ఉపాధ్యాయులు రామకృష్ణ, సాయికుమార్, కృష్ణవేణి, అప్పలనాయుడు, తిరుపతి నాయుడు, దామోదర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయం

– ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

**భోగాపురం, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, వారికి నిత్యం అందుబాటులో ఉండేందుకు అధికారులు చొరవ చూపాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలంలో జిల్లా మార్క్ ఫెడ్ కార్యాలయాన్ని సందర్శించిన బంగార్రాజు సందర్శించారు. జిల్లాలో ఖరీఫ్ రబీ పంటలకు సంబంధించి పలు అంశాలను మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ ఇసుకపట్ల మంజుతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో గురాన చక్రధర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై రైతులకు అవగాహన



**తెర్లాం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం 2025 పైన కుసుమూరు రైతులకు బొబ్బిలి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం మధుసూదన రావు అవగాహన కల్పించారు. గురువారం కుసుమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ రంగ సంస్థలు మరియు చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా జవాబుదారీగా ఉండాలని ఉంటారని ఆయన అన్నారు. ఎవరైనా సమాచారం అడిగితే వాళ్లకు చట్ట ప్రకారం సమాచారం ఇచ్చే బాధ్యత అధికారులకు ఉందన్నారు. అందుకు ప్రజలు సమాచార హక్కు చట్టం 2005 చట్టాన్ని సద్విని చేసుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం పైన పలు రకాల సూచనలు సలహాలు అందించారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వారితో పాటు ఏ .ఈ ఓ వి వెంకటేష్ కుసుమూరు వి. ఏ . ఏ.జి మధు మరియు రైతులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్‌లో 102 చెరువులు అభివృద్ధి

**56 కోట్ల రూపాయలు కేటాయింపుతో అభివృద్ధి**

**జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర రెడ్డి**



**విజయనగరం, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** జలవనరుల శాఖ ద్వారా రిపేర్,రెనోవేషన్, రెస్టొరేషన్(ఆర్ ఆర్ ఆర్) లో 56 కోట్ల రూపాయల అంచనా తో 102 పనులకు ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర రెడ్డి తెలిపారు. నీటివనరుల పునరుద్ధరణ , పరిరక్షణ, , ఆక్రమణల నుండి రక్షించడం ,తాగు నీటి లభ్యత ను పెంచడం , భూగర్భ జలాల రీచార్జ్ కు ఉద్దేశించిన ఈ పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించనున్నాయని కలెక్టర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తాయన్నారు. ఆర్.ఆర్.ఆర్ నిబంధనలను అనుసరించి జిల్లాలో నున్న 7900 చెరువులు ఉండగా వాటిలో కేవలం 102 చేరువులకే ప్రతిపాదనలు పంపడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. మండల వారీగా నున్న చెరువులను పరిశీలించి ఈ నిబంధనల క్రిందకు వచ్చే వాటిని గుర్తించి మరిన్ని ఎక్కువ చెరువుల అభివృద్ధికి కృషి చేయాలనీ జలవనరుల శాఖ చెరువులు ఏ కారణంగా ఈ పరిధిలోకి రాలేదో కారణాలను కూడా వివరించాలని తెలిపారు. ఇక పై ప్రతి గురువారం కార్యక్రమం పై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వారానికల్లా మరో 500 చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ అన్నారు. ఈ సమావేశం లో జలవనరుల శాఖ ఈ ఈ రమణ, పెద్దగెడ్డ ఈ ఈ ప్రదీప్, డి.ఈలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు

తెర్లాం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ : జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గురువారం మండలంలోని వెలగవలస కూనా య వలస గ్రామాల్లో గాలి కుంటి వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ జె. నరేంద్ర నెమలం ఉప పశు వైద్య కేంద్ర వైద్యాధికారిణి ఈ .అరుణ ఆధ్వర్యంలో జరిగిన పశు వైద్య శిబిరాలకు రైతులు విశేషంగా పాడి రైతులు పాల్గొని తమ పాడి ఆవులకు గాలి కుంటి వ్యాధి నిరోధక టీకాల వేయించుకున్నారు. సీజనల్ లో ఈ వ్యాధులు ప్రబలకుండా అందుకు సంబంధించి వ్యాక్సిన్ వైద్య సిబ్బంది పాడి రైతులకు అందించడం వలన తెర్లాం మండల ఉపాధ్యక్షులు చేపెన సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్విని చేసుకోవాలని ఆయన కోరారు . ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచ్లు బోడే ల విజయబాబు చేపేన పాల్గొనరావు ఏ క్స్ ఎంపీపీ



బోడెల సింహాచలం కూనాయ వలస ఎంపీటీసీ కర్రి సత్యనారాయణ పశు వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## బొబ్బిలి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా కృషి చేయాలి: మున్సిపల్ చైర్మన్ శరత్

**బొబ్బిలి, సెప్టెంబర్ 25: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేలా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ తెలిపారు.ఈ మేరకు గురువారం స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్-ఏక్ సాత్-ఏక్ గంట" శ్రమదాన కార్యక్రమం గౌరవ బొబ్బిలి పురపాలక సంఘ చైర్ పర్సన్ శ్రీ రాంబార్కి శరత్ బాబు అధ్యక్షతన ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై చేపట్టడం జరిగినది.ముందుగా నిర్వహించబడిన కార్యక్రమం పై అవగాహన



ర్యాలీ నిర్వహించడం అయినది. తదుపరి ఫ్లైఓవర్ పైన ఉన్న రోడ్డు మరియు ఫుట్ పాత్ ప్రాంతాలను శ్రమదానం చేసి శుభ్రపరచడం జరిగినది. అక్కడ ఉన్న కాగితములను మరియు పిచ్చి మొక్కలను తొలగించి పూల కుండీలలో ఉన్న మొక్కలను శుభ్రపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి, అన్ని సచివాలయాల సిబ్బంది, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు ఇన్చార్జులు పాల్గొన్నారు.

### ఓటు చోర్ గద్దీ చోడ్ అంటూ

## సంతకాల సేకరణ చేపట్టిన కాంగ్రెస్



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్) :** ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఉద్యమం లో భాగంగా.. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో గల రావాడ జంక్షన్ వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కురుపాం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టి కో- ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహసించేలా ప్రజల ఓట్లను దోచుకొని మూడోసారి ముచ్చటగా గద్దెనెక్కిందని, ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు పాల్పడి, లేని ఓట్లను ఉన్న ఓట్లుగా చూపించి ఉన్న ఓట్లను తొలగించి బిజెపి ఓట్ చోరీకి పాల్పడి దొడ్డిదారిన అధికారాన్ని కైవసం చేసుకుందని మండిపడ్డారు. కాగా ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ.. తర తమ భేదాలకు తావు లేకుండా తమ ఓటును హక్కుగా పొందాలనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా మరియు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది పోయి అధికార పార్టీ బిజెపికి అడుగులకు మడుగులొత్తేలా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్ర నేత సారథ్యంలో పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెట్టడం జరిగిందని, ఇందులో ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన వివరాలు బహిరంగ పరచాలని, తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కారానికి ఫిర్యాదుల వ్యవస్థ అందుబాటులో ఉండాలని, ఎన్నికలకు చివరి నిమిషంలో ఓట్ల తొలగింపు లేదా చేర్పులను నివారించాలని, స్పష్టమైన కట్ ఆఫ్ తేదీని ముందుగానే ప్రకటించాలని, ఉద్దేశపూర్వకంగా ఓట్ల తొలగింపుకు పాల్పడిన అధికారులు/ఏజెంట్ల మీద చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లను వివరించారు. పిదప ఓట్ చోర్ గద్దీ చోడ్ ఫార్మేట్లో సంతకాలను వివిధ వర్గాల ప్రజల నుంచి సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తిక లక్ష్మయ్య, ఆరిక ధర్మారావు, నిమ్మక పెంటమ్మ, యువజన విభాగం నాయకుడు నిమ్మక రోహిత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటల నమూనాలతో కుటుంబ ఆహారభద్రత

**– రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్**





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** పలు రకాల పంటల నమూ నాలతో కుటుంబ ఆహార భద్రత ఉంటుందని రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ (ఆర్ వై ఎస్ ఎస్) ప్రవీణ్ కుమార్ అన్నారు.మండల పరిధి లోని తోటపల్లి జట్టు సంస్థ కార్యా లయ ప్రాంగణంలో గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస, గుమ్మ లక్ష్మీపురం మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం యజమానుల శిక్షణ కార్యక్రమం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పంటల నమూ నాలతో కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందని, అదే విధంగా ఆర్థికాభివృద్ధి సాధించ డానికి అవకాశం ఉందన్నారు.కషా యాలు, ద్రావణాలు, జీవామృతాలు తయారు చేయడం, ఉపయోగించే విధానం మరియు ఏ టి ఎం మోడల్, ఏ గ్రేడ్ మోడల్స్, పలు పంటల విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.ఏ విధంగా పంటల నమూనాలు వేయడం, దిగుబడులు సాధించే విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు.శిక్షణలో నేర్చుకున్న విషయాలు సంబంధిత గ్రామాలలో ఎన్‌పిఎం షాప్‌లను మరింత బలోపేతం చేయాలని, ప్రకృతి వ్యవసాయ రైతులకు అన్ని రకాలు అందుబాటులో ఉంచాలని వివరించారు.ఈకార్యక్రమంలో శిక్షకులు సత్యన్నారాయణ, కిరణ్, మాస్టర్ ట్రైనర్ బి.శ్రీరామ్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# నీతి అయోగ్ కమిటీ సభ్యులు అంగన్వాడీ కేంద్రాలు పరిశీలన

**– పరిశీలించిన సభ్యులు మురళి, భీమారావు – కొమరాడ ఐసిడిఎస్ పిఓ గొట్టాపు సుగుణకుమారి**

**– అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలుపై ఆరా – ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, బంగారమ్మలు**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్:అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలు ఆరోగ్య తనిఖీలు పోషకాహార పంపిణీ తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీతి అయోగ్ కమిటీ సభ్యులు మండల పరిధిలోని లఖ నాపురం, నందివానివలస,పెద్దూరు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు.ఈసందర్భంగా అంగ న్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లల్లో రక్తహీనత నివారణే ధ్యేయంగా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం పంపిణీ, పథకాలు అమలు చేస్తున్న పనితీరు ను నీతి అయోగ్ కమిటీ సభ్యులు శెట్టి అప్పలనాయుడు,కె మురళి, పి భీమారావులు పరిశీలించారు.అంగ న్వాడి కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, సరిఅయిన సేవలు అందిం చడంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం నిమిత్తం ప్రభుత్వా నికి నీతి అయోగ్ కమిటీ సభ్యులు సిఫారసు చేయనున్నారు.అంగ న్వాడి కేంద్రాల్లో చదువుతున్న ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాలు అదే విధంగా మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాలలోపు పిల్లల బరువు మరియు ఎత్తులకు సంబంధించిన రికార్డులను పరిశీ లించిన అనంతరం అంగన్వాడి వర్కర్లకు తగు సూచనలు సలహా లను అందజేశారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అంగన్వాడి వర్కర్లకు పలు సూచ నలు సలహాలను నీతి అయోగ్ కమిటీ సభ్యులు అందజేశారు.ఈ పరిశీలనలో కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ ఆకుమారి, రావివలస, పెదగుడబ, ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో పరిసరాలు పరిశుభ్రత

**– పరిసరాలు పరిశుభ్రం చేసిన ఎంపిడిఓ పైడితల్లి,డి టి రాజేంద్ర – సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు**





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో పరిసరాలు పరిశుభ్రతకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టారు ఈమేరకు గ్రామ పంచాయతీ సర్పం చ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల ఉప తహసి ల్దార్ మర్రాపు రాజేంద్ర, మండల రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు, గ్రామ రెవెన్యూ అధికారి ఉద్దవోలు కరుణా కర్ ఆధ్వర్యంలో గురువారం పరిస రాలు పరిశుభ్రం చేశారు.ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరి చారు.అదే విధంగా స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండే లా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు లు తెలిపారు.ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ,ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నా మని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు తెలిపారు.

గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు తెలిపారు.స్వచ్ఛ త హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త చెదారం లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పా రావు వెల్లడించారు.రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీ పంలోని పక్కా కాలువల్లోకి మళ్లిం చడం జరిగిందన్నారు.దోమల నివార ణకు కాలువల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగు తోందని పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రాపు శ్రీనివాస రావు,బొబ్బిలి వెంకట దామోదర రావు, గొంగాడ తిరుపతినాయుడు, గంట సింహాచలంనాయుడు,తెర్లి వసంతకుమార్, మర్రాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లచ్చయ్య పేటలో స్త్రి నారి స్వశక్తి పరివార అభియాన ఉచిత వైద్య శిబిరం



**సీతానగరం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ :** మండలంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లచ్చయ్యపేటలో డాక్టర్ పి.ఉషారాణి ఆధ్వర్యంలో స్వస్తి నారి శక్తి పరివార అభినయ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు పి.ఉషారాణి ప్రోగ్రాం అధికారి రఘు మాటలతూట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సె ఈ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారుఈ ఉచిత వై ద్య శిబిరాలు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేశామన్నారు ఈ శిబిరాలు ద్వారా మహిళల్లో ఉండే రక్తహీనత పో పోషక విలువలు గర్భిణీలు అలాగే యుక్తవేశ ఉన్న మహిళల్లో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేసి వారికి కావలసిన వైద్యం అందించి మందులు పంపిణీ చేయబడతాయన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి మహిళలో సద్వినియోగం చేసుకోవాలన్నారు అ క్యాన్సర్ క్షయ వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలు చేయబడ్డాయి అన్నారు కార్యక్రమంలో సి హెచ్ ఓ ఎస్వి రమణ సూపర్వైజర్ ఏవి రవణమ్మ గ్రామ సర్పంచ్ వి.తాతబాబు, కార్యకర్త ఎంపీటీసీ సింహాచలం వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన హిందీ ప్రచార సభ బృందం



పాలకొండ, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రతినిధి బృందం గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి హిందీ భాషాభివృద్ధికి ప్రాతినిధ్యం చేశారు. ప్రచార సభ కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి నేతృత్వంలో రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధికి తోడ్పాటు అందించవలసినదిగా మంత్రి అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని గైబువల్లి తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడును ప్రతినిధి బృందం సభ్యులు చొంగ శివానంద్, ఇంతియాజ్ లు శాలువ కప్పి, జ్ఞాపిక పుష్పగుచ్చములతో సత్కరించారు. హిందీ ప్రచార సభ ప్రత్యేక హిందీ పత్రికను మంత్రికి బహుకరించారు. ఎస్.గైబువల్లితో పాటు ప్రచార సభ సభ్యులు చొంగ శివానంద్, ఇంతియాజ్ లు మంత్రికి హిందీ ప్రచార సభ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో హిందీ భాషాభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడుకు ఏపీ హిందీ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎల్.నాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోనే శ్రీధర్ ధన్యవాదములు తెలిపారు.

# మండల పరిషత్ ఆవరణలో స్వచ్ఛత హి సేవ



**మక్కువ, సెప్టెంబర్ 25, (మేజర్ న్యూస్) :** మక్కువ మండల ప్రజా పరిషత్ ఆవరణలో గురువారం నాడు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ అర్జునరావు ఆద్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎంపిడిఓ , ఎన్.సూర్యనారాయణతో పాటు మండల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది , వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ తదితర పాల్గొన్నారు.

# 104 సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**– ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి – మందులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి – జిల్లా మేనేజర్ ఎస్.కృష్ణ**





**మక్కువ, సెప్టెంబర్ 25, (మేజర్ న్యూస్) :** 104 వాహనం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మేనేజర్ ఎస్ కృష్ణ ఆదేశించారు. గురువారంనాడు మక్కువ మండలం, మూలవలస గిరిజన గ్రామంలో 104 వాహనం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన అకస్మాత్తు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై అక్కడ గిరిజనులు అడిగి ఆరా తీసారు. 104 వాహనం లో రికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు. వాహనాన్ని తనిఖీ చేసి, పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలందించాలని ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని, అలాగే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని సిబ్బందికి ఆదేశించారు. 104 వాహన వైద్య సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటివ్ ఎక్సిక్యూటివ్ మురళీకృష్ణ, వైద్య సిబ్బంది,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాలో మొదటి స్థానంలో ఆదర్శ జిల్లాగా పార్వతీపురం మన్యం

**– దక్షిణ భారతదేశంలో వరుసగా రెండోసారి తొలి ర్యాంకు – జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలవాలి**

**– సమన్వయంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమన్న జిల్లా కలెక్టర్**





పార్వతీపురం, సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ : దక్షిణాలో మొదటి స్థానలో ఆదర్శ జిల్లాగా పార్వతీపురం మన్యం ఆశావహ జిల్లాగా వరుసగా రెండోసారి పార్వతీపురం మన్యం ఎంపిక కావడం పట్ల జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి హర్షం వ్యక్తం చేసారు. సమన్వయంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుందని మరోసారి అధికారులు నిరూపించారని, ఇందుకు కృషిచేసిన ప్రతీ బ్లాక్ స్థాయి అధికారికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, నిబద్ధతతో పనిచేసి జిల్లాను జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పూర్తిగా పీవిటీజి జనాభా గల ప్రాంతంలో విద్య, ఆరోగ్యం, పోషకాహారం, జీవనోపాధి, మౌలిక సదుపాయాలు వంటి 12 కీలక సామాజిక రంగ సూచికలలో ఆయా రంగాలలో నీతిఅయోగ్ పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆశావాహ జిల్లాలు, బ్లాక్‌లలోని సూచికలలో శత శాతం సంతృప్తిని సాధించడం ద్వారా ఈ ర్యాంకులను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా నీతిఅయోగ్ ప్రకటించిన జోన్ –3 డెల్టా ర్యాంకింగులో జూన్ 2025 మాసానికి మన్యం జిల్లా దక్షిణ భారతదేశంలో ఫస్ట్ ర్యాంకు సాధించిందని, ఇదే బ్లాక్ మార్చి 2024లో కూడా ఫస్ట్ ర్యాంకు సాధించి, ఇపుడు మరోసారి గెలిచి దేశంలోని అనన్యమైన రికార్డును నెలకొల్పడం అభినందనీయమన్నారు. నిరంతరం అభివృద్ధి సూచికలను పెంచుతూ మనుమకొండ ఆదర్శ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణీయమైన కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేయడం ద్వారా ఈ రికార్డు నెలకొల్పిందని కలెక్టర్ గుర్తుచేశారు. నీతిఅయోగ్ ర్యాంకింగ్ ప్రకటించడంతో పాటు రూ.1.5 కోట్లు రివార్డును ప్రకటిస్తుందని, ఇప్పటివరకు రెండు సార్లు సాధించడం ద్వారా మొత్తం రూ.3 కోట్ల వచ్చాయన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ వివరించారు.

## వైటిసిలో ఉన్న గిరి శిఖర గర్భిణీల
# వసతి గృహ సిబ్బందిని కొనసాగించాలి
**– గిరిజన నాయకులు**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం వైటీసీలో గత ఏడు సంవత్సరాలుగా గిరిశిఖర గర్భిణీ స్త్రీల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందిని అకారణంగా విధుల నుండి తొలగించడం చాలా బాధాకరమని గిరిజన సంఘం నాయకులు రోబ్బా లోవరాజు, ఇంటికుప్పల రామకృష్ణారావు, పల్ల సురేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిడిఏ లో నిధులు లేవన్న కారణంగా వారిని తప్పించడం చాలా బాధాకరమన్నాడు. గత ఏడు సంవత్సరాలుగా ఈ గిరిజన ప్రాంతంలో శిశు మరణాలు, గర్భిణీల మరణాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టాయనీ,దీనికి ప్రధానమైన కారణం గిరిశిఖర గర్భిణీ స్త్రీల వసతి గృహ వైద్య సిబ్బందే కారణమన్నారు. ఈ యొక్క సిబ్బంది చేస్తున్నటువంటి సేవలు,భారతదేశంలో ఎక్కడ లేనటువంటి ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి శిఖర గర్భిణీ స్త్రీల వసతి గృహాలను పెట్టవలసింది పోయి, ఇలా ఆపడం అనేది చాలా అన్యాయమన్నారూ. అంతేకాకుండా కరోనా కాలంలో కూడా సగం జీతాలుకి పనిచేసినటువంటి వీళ్ళు సేవలు గుర్తించి వీళ్ళని వైటీసీ కేంద్రాల్లో కొనసాగించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లిస్తారని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు.

# శ్రీ కోట దుర్గ ఆలయం వద్ద స్వచ్చాంధ్ర కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోటదుర్గ అమ్మవారి ఆవరణలో గురువారం నగర పంచాయతీ సిబ్బంది స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దసరా ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ రత్నంరాజు తెలిపారు. అన్న ప్రసాద వితరణ పరిసరాలను ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

# గ్రామాలు పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, సెప్టెంబర్ 25 (మేజర్ న్యూస్) :** గ్రామంలో శుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ “స్వచ్ఛత హీ సేవ” కార్యక్రమాన్ని గురువారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో బాడంగి భీమవరం ముగడ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో ప్రజలతోకలిసి గ్రామంలోని వీధులు, పాఠశాలలు, దేవాలయ ప్రాంగణాలను శుభ్రపరిచారు. యువత, మహిళా సంఘాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. చెత్తను తొలగించి, పరిశుభ్రతను కాపాడాలని ఎంపీడీవో రామకృష్ణ వారితో ప్రమాణం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, అందరూ దీన్ని అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. చెత్తను సక్రమంగా పారవేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు శుభ్రతపై నినాదాలు చేస్తూ ఊరంతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులను గౌరవించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్ పంచాయితీకార్యదర్శి ఎం ధనుంజయ నాయుడు ముగడ గ్రామ వైస్ ప్రెసిడెంట్ టీ మురళి పంచాయతీ కార్యదర్శి వై సూర్యరావు భీమవరం గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్ప తిరుపతి నాయుడు మాస్టారు పంచాయతీ కార్యదర్శి బంగారు బాబు బాడంగి పోలీసులు అధికారులు ప్రజలు, గ్రీన్ అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ డే వేడుకలు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ ఫార్మాసిస్ట్ రోజును పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.కె.చిరంజీవి ఆధ్వర్యంలో ఫార్మాసిస్ట్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ వారి సేవలను కొనియడరూ. ఈ కార్యక్రమంలో ఆర్యంఓ డా.కె.రవి కుమార్, సీనియర్ వైద్యురాలు డా.బి. వాగ్దేవి డా.యం. హరి, డా. రౌతు భారతీ స్త్రీ వైద్య నిపుణులు, డా.బి. శోభా రాణి స్త్రీ వైద్యనిపుణులు.ఎడా యస్ రాజీవ్ , ఫార్మాస్యూటికల్ ఎఎ ఆఫీసర్ కోటేశ్వరమ్మ మోహన్ కిషోర్ కుమార్వ పారిపాలనా అధికారులు డా. సాకేత్ గుంపు స్వామి, ఆఫీస్ సూపరింటెండెంట్ అర్ శ్రీనివాస్, సీనియర్ సహాయకులు ధనుంజయ్ పాడి, జూనియర్ అసిస్టెంట్ శివ ప్రసాద్ శివకుమార్ ఉన్నారు.

## 27న బాడంగిలో కొత్త పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం

### టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు





**బాడంగి, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** బాడంగి మండల కేంద్రానికి సమీపంలోని కామన్నవలస గ్రామంలో, శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం ఎదుట, ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 1:05 గంటలకు శ్రీ సోమేశ్వర స్వామి ఎనర్జీ స్టేషన్ ఐఓసిఎల్ పెట్రోల్ బంక్ ఘనంగా ప్రారంభం కానుంది. ఈ బంక్ యజమాని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయిని వలస ఎంపీటీసీ, ఉమ్మడి విజయనగరం జిల్లా ఏపీ ఎరుకుల సేవా సంఘం అధ్యక్షులు పాలవలస గౌరు ఓ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ, పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బేబీ నాయన, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, మాజీ మంత్రి, ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, బుడా చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు తదితరులు హాజరుకానున్నారని వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ పెట్రోల్ బంక్ను విశాలమైన ప్రాంగణంలో, చుట్టూ తోటలతో ఆహ్లాదకర వాతావరణంలో, చిలకపాలెం–రాజాం–బాడంగి మీదుగా రామభద్రపురానికి వెళ్లే ముఖ్య రహదారి పక్కన నిర్మించారు. కస్టమర్లకు అవసరమైన అన్ని సదుపాయాలు ఈ బంక్లో లభిస్తాయని పాలవలస గౌరు పేర్కొన్నారు. బాడంగి మండల ప్రజలు చిరకాలంగా ఎదురుచూసిన పెట్రోల్ బంక్ ఇది. ఇప్పటివరకు బంక్ లేక ఇంధన అవసరాల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఆ లోటును పాలవలస గౌరు–పార్వతి దంపతులు తీర్చినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు తెలిపారు.

## రాయుడు పేటలో అనా దికారిక మద్యం పట్టివేత



పూసపాటిరేగ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో అనధికారిక మద్యం దుకాణాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. దాడుల్లో భాగంగా పూసపాటిరేగ మండలంలోని పతివాడ పంచాయతీ శివారు గ్రామమైన రాయుడుపేట గ్రామాల్లో ఓ వ్యక్తి నిర్వహిస్తున్న గొలుసు గొలుసు దుకాణం పై దాడులను నిర్వహించి ఎనిమిది మద్యం సీసాలను 180 పరిమాణం గల మద్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. గొలుసు దుకాణాన్ని నెరవేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టు రిమాండ్కు తరలిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సిఐ రవికుమార్ తెలిపారు. ఎవరైనా అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యాన్ని సేవించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు. గొలుసు దుకాణాలపై ఎవరైనా సమాచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, అటువంటి వారిపై శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీఐ రవికుమార్ హెచ్చరించారు.

# ఆదివాసీల ఆస్తులను కొల్లగొట్టితే సహించేది లేదు

### – జల సమాధి చేయొద్దు – సిపిఎం కేంద్ర కార్యదర్శి అప్పల నరసయ్య





**పాచిపెంట, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్ :** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం పేరిట ఆదివాసీల ఆస్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొల్లగొట్టితే సహించేది లేదని ఆదివాసీలను జల సమాధి చేస్తే ఊరుకునేది లేదని సిపిఎం కేంద్ర కార్యదర్శి అప్పల నరసయ్య హెచ్చరించారు. మండలంలో సతాబి గిరిజన గ్రామంలో గురువారం జీపు జాత లో భాగంగా సిపిఎం పార్టీ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కార్యదర్శి అప్పల నరసయ్య మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు చేపడుతున్న సర్వేను తక్షణమే ఆపివేయాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన అల్లూరి సీతారామరాజు జిల్లా మరియు పార్వతిపురం మన్యం జిల్లాలకి సంబంధించి సుమారు 600 గిరిజన గ్రామాలు జల సమాధి అయ్యే అవకాశం ఉందని అన్నారు. పార్వతిపురం మన్యం జిల్లాలో పాచిపెంట మండలానికి సంబంధించి ఐదు గిరిజన గ్రామాలు నీట మునిగిపోతాయని తెలిపారు. మండలంలోని సదాభి, మూట కూడు, తంగ్రామ్, గరసి గుడ్డి, చిట్టి లబ గిరిజన గ్రామాలు నీటి మునిగిపోతాయని తెలిపారు. గిరిజనులకు ఎటువంటి సమాచారం తెలపకుండా సర్వే చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాని గ్రూపుకు సంబంధించిన నవయుగ ప్రాజెక్టుకి సుమారు 12000 ఎకరాలు కట్టబెట్టేందుకు సిద్ధమవుతున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు కు వ్యతిరేకిస్తూ పోరాట కమిటీ జీపు జాత ద్వారా ఆయా గ్రామాల ఆదివాసులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కొల్లి గంగనాయుడు, ఎన్ వై నాయుడు, కోరాడ ఈశ్వరరావు, మద్రి శ్రీనివాసరావు, గిరిజన నాయకులు సతాబి సర్పంచ్ శిల్పదని రామయ్య మరియు గిరిజనులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



**పార్వతీపురం సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనువాసు రాజు కేంద్ర ప్రభుత్వ పథకాలను యువతకు చేరువ చేయడం మరియు వాటిని ఉపయోగించుకుని ప్రయోజనం పొందేలా వారిని ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఒక పుస్తకాన్ని కూడా విడుదల చేశారు. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువభారత్ నిర్వహించిన ఈ కార్యక్రమం భాస్కర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఫ్లాగషిప్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న పి. దిలీప్ కుమార్,ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్. విజయ్ స్వరూప్, అడిషనల్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎమ్.కంచి బాబు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ వై. భరత్ కుమార్ వీరందరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, స్కిల్ ఇండియా మిషన్, జల జీవన్ మిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ఆటల్ ఫంక్షన్ యోజన స్టాండ్ అప్ ఇండియా, స్వచ్ఛభారత్ మిషన్, , ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డ్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం, ప్రధానమంత్రి ముద్రా యోజన, అనేక పథకాలపై వీరందరూ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు ద్వారా తెలియజేశారు. ఈ పథకాలు పైన పూర్తి వివరాలను మరియు విద్యార్థిని విద్యార్థులకు వాటి యొక్క ప్రాముఖ్యతను మరియు వాటి యొక్క విధానాలను తెలియజేశారు. అదేవిధంగా పథకాలపై విడుదల చేసిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్, పాంద్రంకి సంతోష్ కుమార్, సామాజిక కార్యకర్త ఆకుల శ్రీనివాస్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురంలో స్వశక్తి నారి మెగా వైద్య శిబిరం

### మహిళల ఆరోగ్య భద్రతకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయుక్తమన్న ప్రజా ప్రతినిధులు





పూసపాటిరేగ, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్య భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమం సంజీవని లాంటిదని సర్పంచ్ బాల రామలక్ష్మి అన్నారు. గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ మెగా వైద్య శిబిరం వైద్యాధికారుల బృందంలతో కలిసి గురువారం ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని సర్పంచ్ బాల రామలక్ష్మి మాజీ సర్పంచ్ విక్రమ్ జగన్నాథం, ఉప సర్పంచ్ అప్పలరాజు, ఇనప కుర్తి శ్రీనివాసరావు, అప్పారావులతో కలిసి వైద్యాధికారి ప్రతాప్ సమక్షంలో శిబిరాన్ని లాంఛనంగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాల రామలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఆరోగ్య సంజీవిని లాంటిదన్నారు ప్రధానమంత్రి మోడీ జన్మదినం పురస్కరించుకొని మహిళల కోసం ఇటువంటి కార్యక్రమం ప్రవేశపెట్టడం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్న ఆశాభావాన్ని రామలక్ష్మి వ్యక్తం చేశారు. మహిళలకు వివిధ రకాల క్యాన్సర్ వంటి ప్రమాదకర రుగ్మతలు ఉంటాయని, ఖర్చుతో కూడిన క్యాన్సర్ పరీక్షలు చేయించుకునేందుకు ఎంతోమంది వెనుకంజ వేస్తున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్క్రీనింగ్ టెస్ట్ లో ప్రత్యేక వైద్యుని పనులు ఏర్పాటు చేయడం ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ మెగా వైద్య శిబిరానికి గోవిందపురం పిహెచ్సి పరిధిలో వందలాదిమంది శిబిరానికి చేరుకొని ఆరోగ్య పరీక్షలను చేయించుకునేందుకు పోటీ పడ్డారు. ఇదే శిబిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం మేళ ఆకట్టుకుంది. రక్తలేమి, గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై కూడా ఈ శిబిరం ద్వారా ఐసిడిఎస్ అంగన్వాడీలు అవగాహన కల్పించారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం నుండి సేవలు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు డాక్టర్ ఎస్.శశిభూషణ్ అన్నారు. ఆమదాలవలస మున్సిపల్ హై స్కూల్ గేటు నందు గురువారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి ప్రత్యేక అవసరాల పిల్లల పరికరాల నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కాన్పూర్ కు చెందిన అలింకో సంస్థ, సమగ్ర శిక్ష కలిపి సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలింకో నుండి డాక్టర్ రంజాన్, అజిత్ లు హాజరయ్యి ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఆర్. వెంకట్రావు, జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బుడుమూరు గోవిందరావు, సహ సమన్వయకర్త వి.ఉమా నాలుగు మండలాల ఎంఈఓ లు టింగ రాజు, బి.ధనుంజయరావు, కె.శ్రీనివాసరావు, పి.రాజారావు, స్థానిక పాఠశాల హెచ్ఎం వై. లత, ఎంఆర్సి సిబ్బంది, నాలుగు మండలాలకు చెందినటువంటి సహిత ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు పిల్లలు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.



# పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

**మెలియాపుట్టి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** రైతులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ ఎం. కరుణాకరరావు సూచించారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని సుందరాడ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఆరు నెలల పైబడిన ప్రతీ పశువుకు ఈ టీకాలు వేయించాలని, సూడిద ఉన్న పశువులకు కూడా ఈ టీకాలు వేయించవచ్చున్నారు. గాలి కుంటు వ్యాధి సోకిన పశువుల్లో పాల దిగుబడి తగ్గిపోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ సోమేశ్వరరావు, సిబ్బంది సంపత్ రావు, రమేష్ ,మీనాక్షి, చలపతి, గణపతి ,చిరంజీవి జిన్నా మరియు బరోడా అశోక్ ,రైతులు పాల్గొన్నారు.



# దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ స్పీకర్

**ఆమదాలవలస, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని మాజీ స్పీకర్, వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబం గురువారం దర్శించుకున్నారు. శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి గా అవతరించిన అమ్మవారిని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు, అమ్మ వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మేయర్ రాయని భాగ్య లక్ష్మీ, రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీ వావిలిపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట కొత్తమ్మతల్లికి భక్తులు తాకడి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** కొత్తపేటలో వేచియున్న కొత్తమ్మతల్లిని గత మూడు రోజులుగా వేలాదిమంది భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గత సంవత్సరాలుగా భక్తులు కొత్తపేటలోని కొత్తమ్మతల్లిని దర్శించుకొని తరువాత కొటబొమ్మాళి కొత్తమ్మతల్లిని దర్శించుకోవడం అనావాయతి ఉంది. మూడు రోజులు పాటు భజన కార్యక్రమాలు, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన గాయకులచే నిర్వహించబడ్డాయి. చివరి రోజు గురువారం వందలాది మంది భక్తులకు మజ్జిక ప్యాకెట్లు, ఆమ్మవారి ప్రసాధం. అందజేశారు

# చిరకాలం వర్ధిల్లేది కళ ఒక్కటే..




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** చిరకాలం వర్ధిల్లేది కళ ఒక్కటేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోదవరం హేమలత స్మారక సంస్థ ఆధ్వర్యంలో సుప్రసిద్ధ గాయకులు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి కార్యక్రమాన్ని నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం వద్ద చిత్రకారుడు సోదవరం ఈశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. భారతీయ హ్యూమన్స్ రైట్స్ కౌన్సిల్ (బిహెచ్ఆర్సి) తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ గవర్నర్ జి.ఇందిరాప్రసాద్ మాట్లాడుతూ చిత్రకారుడిగా, గాయకుడిగా సేవలందిస్తున్న ఈశ్వరరావు ఆధ్వర్యంలో గాయనీ గాయకులకు పరిచయం చేయడం, పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు స్మరించుకుంటూ కళలు, క్రీడలను ప్రోత్సహించే విధంగా ఈశ్వరరావు సేవలందించడం అభినందనీయమన్నారు. బిహెచ్ఆర్సి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మణిశర్మ మాట్లాడుతూ వివిధ రంగాల వారిని ప్రోత్సహించే విధంగా ఈశ్వరరావు పనిచేస్తున్నారని, తల్లిదండ్రులను మరిచిపోతున్న నేటి రోజుల్లో వారిని గుర్తు చేసుకొని కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. సాహితీ చైతన్య కిరణాల వ్యవస్థాపక అధ్యక్షుడు భోగెల ఉమామహేశ్వరరావు (ఉమాకవి), ఉపాధ్యాయురాలు పనస అరుణ, న్యాయవాది పాతిన మురళీధర్, తెరవే ప్రతినిధి రమణమూర్తి ప్రసంగించారు. ఈ సందర్భంగా సింహాద్రి శ్రీనివాసరావు, శివప్రసాద్, వి.బి.రాజు, చౌదరి శ్రీనివాస్, సోంపింటి ఉమ, జి.రమ్య, జి.హేమవర్షిణి, జి.జ్యోస్నిక గంగ, విద్యార్థినులు యామిని, దర్శిని, చైతన్య తదితరులు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గేయాలను ఆలపించి ఆహుతులను అలరించారు. వీరికి అతిథులు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.

# ఎర్రన్న విద్యాసంకల్పం

## - ఆర్.అర్.బి, గ్రూప్-డి అభ్యర్థులకు సి.బి.టి మాక్ టెస్ట్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం “ఎర్రన్న విద్యా సంకల్పం” లో భాగంగా ఉద్యోగార్ధులకు ఉపయోగపడేలా మరో కార్యక్రమాన్ని రూపొందించారు. ఆర్.ఆర్.బి, గ్రూప్ – డి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్ధులకు వీలుగా మాక్ టెస్ట్ ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ లు గురువారం నాడు నిర్వాహకులు విడుదల చేశారు. ఈనెల 28వ తేదీ ఆదివారం నిర్వహించనున్నారు. ఇందుకోసం నగరంలోని ఉమెన్స్ కళాశాల రోడ్ దరిలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మాక్ టెస్ట్ రిజిస్ట్రేషన్ లింక్ https://www.yvssrikakulam.live/register ద్వారా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు పరీక్ష రోజు ఉదయం పది గంటలకు హాజరు కావాలని కోరారు. జిల్లాలోని నిరుద్యోగులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి ఈ మాక్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా వాసులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషి శరీరం, మనస్సు, తెలివితేటలు, ఆత్మ సమన్వయంతోనే సమగ్ర మానవతావాదం సాధ్యమని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించారని మెప్మా పథక సంచాలకులు యస్.వెంకటరావు అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేర యువ భారత్ శ్రీకాకుళం సౌజన్యంతో ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీన్‌దయాళ్ ఆలోచనలు గ్రామాభివృద్ధికి మార్గదర్శకమని, వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థతో పాటు స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు దేశ బలపాటుకు పునాది వంటివని ఆయన వ్యాఖ్యానించారు. విశిష్ట అతిథి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.శ్రీనివాసరావు పాత్రో మాట్లాడుతూ... భారతీయ రాజకీయాలు పాశ్చాత్య సిద్ధాంతాలపై ఆధారపడకూడదు. మన ప్రాచీన సంస్కృతిలోనే భవిష్యత్తు దాగి ఉంది. ఆధునిక సాంకేతికతను స్వీకరించాలన్నా అది భారతీయ అవసరాలకు



తగ్గట్టుగా ఉండాలని ఉపాధ్యాయ్ అభిప్రాయపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ సూపరింటెండెంట్ ఎల్.రేఖ, స్పందన వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పి.కృష్ణారావు, లైఫ్ ఫ్యూయల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ సంయుక్త కార్యదర్శి యస్.సత్యనారాయణ, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ దూసి సంతోష్, మేర యువ భారత్ వాలంటీర్లు మట్ట ప్రియాంక, గార మౌనిక, గుండ వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ను ఆదర్శంగా తీసుకోవాలి



**టెక్కలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** పండిట్ దీన్ దయాళ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ అన్నారు. పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని స్థానిక 122,150 పోలింగ్ బూతులుకు సంబంధించి తొలిసూరిపల్లి, విక్రాంపురం మరియు పలు గ్రామాలలో అధ్యక్షులు రాంజీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని, స్వేచ్ఛ, సమానత్వమే ఆయన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనాకుమార్, టెక్కలి ప్రధాన కార్యదర్శి నేతింటి రాజారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బయో మెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్ టెక్నిక్స్ అండ్ అప్లికేషన్స్ పుస్తకం ఆవిష్కరణ




**టెక్కలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఐతం కళాశాల ఈ సీ ఈ విభాగ ఆచార్య బృందం డాక్టర్ మళ్ల జయమన్మదరావు, డాక్టర్ దాసరి యుగంధర్, డాక్టర్ కోడూరు శ్రీలక్మి, శివశంకర్ రాజమణి.పి. లు,ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే. ఎ ఐ టెక్నిక్స్ కు సంబంధించి, బయో మెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్ పద్ధతులు మరియు అనువర్తనాలు అనే పుస్తకాన్ని రచించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎ ఐ యుగం లో సాంకేతిక అభివృద్ధికు కావాల్సిన అన్ని రంగాలకు దీటైనా విద్యా ప్రమానాలకు సరిపడా ఇటువంటి పుస్తకాలు రచిస్తూ, ప్రయోగాత్మక విద్యను అందించాల్సి న అవుసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు, ఈ సీ ఈ విభాగధిపతి డాక్టర్ వి అశోక్ కుమార్, సహాయాధిపతి, డాక్టర్ ఎమ్ ఎస్ ఆర్ నాయుడు మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఈ పుస్తక రచనా బృందానికి అభినందించారు.

# కోళ్లకు కొక్కర వ్యాధి టీకాలు వేయించాలి



**పాతపట్నం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కో క్కర వ్యాధి నివారణ టీకాలు దేశవాళీ కోళ్లకు తప్పనిసరిగా వేయించుకోవాలని పాతపట్నం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలో కూర్మన్నపేట గ్రామంలో కో క్కర వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు .కొక్కెర వ్యాధి వలన రైతులు ఆర్థికంగా నష్టపోతారని అందువలన ప్రభుత్వం ప్రతి గురువారం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**పలాస, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలవలస వైకుంఠ రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గ సంత మైదానం వద్ద గల వాజ్ పాయ్ విగ్రహం వద్ద దీన్ దయాళ్ చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వైకుంఠ రావు మాట్లాడుతూ ఈ దేశం కోసం ధర్మం కోసం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25 న ఉత్తరప్రదేశ్ లో జన్మించారని గుర్తు చేశారు. ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధ్యక్షులు గా పనిచేసారని అన్నారు. 1952 లో భారతీయ జనసంఘ్ పార్టీలో చేరి ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారని అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం పార్టీ బాధ్యతల భుజాన వేసుకొని విజయపథంలో నడిపించారని అన్నారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ మాజీ కన్వీనర్ రామానంద స్వామి, సీనియర్ నాయకులు కంచరాన భుజంగరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వైశ్యరాజు మోహన రాజు, పొందర దుదిష్టి పాత్రో, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఘని, మార్కెట్ కమిటీ సభ్యులు నర్తు రామారావు, కంచరాన మహందాత, కింతల పెద్ద రామన్న, కాకినాడ రూరల్ రూరల్ మండలం అధ్యక్షులు నందూరి సత్తిబాబు, బతకల దామోదరరావు తదితరులు పాల్గొన్నారు

# కొత్తమ్మ తల్లి చల్లని దీవెనలు అందరి పై ఉండాలి

### – రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



**పలాస, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కొత్తమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి పై ఉండాలని వైఎస్ఆర్ సిపి నేత, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆయన తన సతీమణి శ్రీదేవితో కలిసి కొత్తమ్మ తల్లిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం కొత్తమ్మ తల్లి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. అమ్మలు గన్న అమ్మ కొత్తమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని, రైతులందరూ పాడిపంటలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్ఆర్ సిపి కోటబొమ్మాళి మండల శాఖ అధ్యక్షులు సంపతి రావు హేమ సుందర్ రాజు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైసిపి యువజన నేత బొడ్డు వెంకటరమణ, వైసిపి పలాస యువజన నేత సిద్ధార్థ త్యాడి, కోటబొమ్మాళి రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షలు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పలు క్వాంటిటేటివ్ పరీక్షలు నిర్వహించారు. ఎస్సే రైటింగ్, వర్డ్ బిల్డింగ్, స్పెల్ బి వంటి పలు కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రొటేరియన్ రంగారావు, పోలియో చైర్మన్ 3020 విచ్చేసి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. జాతీయ సేవా పథకం ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా ఎన్నికైన జలుమూరు రవిబాబును, పోలియో చైర్మన్ రంగారావు, రోటరీ క్లబ్ సభ్యులు దుస్సాలువాతో సన్మానించారు. రంగారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రోటరీ ప్రెసిడెంట్ వీ.టి. చౌదరి, రోటరీ సెక్రెటరీ జె.వెంకటేశ్వరరావు ప్రసంగించారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ బి. ఏ. స్వామి, జలుమూరు రవిబాబు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ, సిల్లా రవి, సంజీవరావు మాస్టారు, అధ్యాపకులు ధవళ నారాయణరావు, చిన్నారావు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వివిధ కాంపిటీషన్స్ లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ బి శ్యాంసుందర్ అభినందనలు తెలియజేశారు.

# మండల పరిషత్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రమదాన్



**కొత్తూరు, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రధామంత్రి శ్రమదాన్ కార్యక్రమం చేపట్టారు. అపరిశుభ్రత గా ఉన్న కంప్లెక్స్ ను యంపిడిఓ నీరజ, సూపరెండెంట్ బివియస్ ప్రసాదరావు (రాంబాబు) ఆధ్వర్యంలో సిబ్బంది శ్రమదాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంప్లెక్స్ చుట్టూ ఉన్న పరిసరాల లో పేరుకు పోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కాంప్లెక్స్ ఉన్న బూజు ను తొలగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం ఉదయం ఏడు గంటల నుండి ఎనిమిది వరకు శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిడిఓ వి నీరజ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఒక్కరిది కాదని, ప్రజల భాగస్వామ్యం మన పరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలని, ఈ కార్యక్రమం పై ప్రజలల్లో చైతన్యం కలిగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో మండల పరిషత్ పరిపాలన అధికారి బసవ రాంబాబు, కర్లెమ్మ పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు కొత్తూరు ఆర్టీసీ కంట్రోలర్ జంక వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

### – బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



**టెక్కలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజులు పాటు అనేక సేవా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 28వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు మరియు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఒక ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు కూడా తమ రక్తాన్ని ప్రమాదంలో ఉన్నవారికి అందజేసి వారి కొత్త జీవితానికి ప్రాణం పోసే విధంగా రక్తదానం అందించండి అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల యువకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు.

# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**– జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వరరావు నాయుడు**



**పెదబయలు, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు అల్లూరి సీతారామ రాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా టి. విశ్వేశ్వర నాయుడు తెలిపారు. పి.హెచ్.సి పెదబయలు వైద్యాధికారితో మాట్లాడుతూ వైద్యం కొరకు వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీసారు. ఓ పి రిజిస్టర్ లో నమోదు చేస్తున్న రోగుల వివరాలను పరిశీలించా మన్నారు, అనంతరం ల్యాబ్ గదిని పరిశీలించి జ్వర లక్షణాలు, ఇతర వ్యాధులతో వచ్చే రోగులకు నిర్వహిస్తున్న వ్యాధి నిర్ధారణ పరిక్షల రికార్డులను తనిఖీ చేసారు. సంబందిత ల్యాబ్ సిబ్బంది సకాలంలో వ్యాధి నిర్ధారణ పరిక్షలను నిర్వహించి వైద్య చికిత్సకు సహకరించాలని కోరారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలు, అందించిన సేవలను పరిశీలించారు. పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న మందులను, అత్యవసర వ్యాక్సిన్ లను పరిశీలించారు. అత్యవసర సేవలకు ప్రజలకు పి.హెచ్.సి సిబ్బందికి అందుబాటులో ఉంచాలని ఫార్మసిస్ట్ కు ఆదేశించారు, పి.హెచ్.సి కి సంబందించిన అన్ని రికార్డులను, వార్డులకు అవసరమైన పరికరాలను ఎప్పటికప్పుడు వైద్యాధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు . పి.హెచ్.సి లో సుఖప్రసవం పొందిన బాలింతను పరిశీలించారు. వైద్య చికిత్స పొందుతున్న రోగులను, సికిల్ సెల్ వ్యాధి బాదితురాలికి అందిస్తున్న వైద్య సేవలపై వైధ్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. వైద్యం కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాద పూర్వకంగా మెలగాలని . క్షేత్ర స్ధాయి సిబ్బంది రోజు వారి పిన్ పాయింట్ ఆదారంగా గ్రామ సందర్శనలు నిర్వహిస్తూ రోగులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని పర్యవేక్షణ సిబ్బంది సందర్శనలు విస్తృతం చేయాలని ఆదేశించమన్నారు . విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యా క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , పి.హెచ్.సి వైద్యాధికారి డా. పి. సత్యశ్రీ, జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారులు జి. సింహాద్రి, ఏం. సంజీవ పాత్రుడు, వైద్య సిబ్బంది పాల్గున్నారు.

## హల్చల్ చేసిన కొండ చిలువ హతం



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని ఆంపురం గిరిజన గ్రామంలో 6అడుగుల కొండచిలువను గ్రామస్తులు గురువారం హతమార్చారు. గ్రామంలోని వీధిలో కోలు బిగ్గరగా అరుస్తూ ఉండటంతో కొంతమంది గ్రామస్తులు వెళ్ళి చూడగా కొండచిలువ కోడిని పట్టుకుని మింగడానికి ప్రయత్ని స్తుండగా.. గ్రామస్తులు కర్రలతో కొట్టారు. పొలం వైపు వెళ్ళిపోవడంతో గ్రామస్తులు వెంబడించి హతమార్చారు.

## కొత్తూరు సబ్ స్టేషన్ పరిధిలో 27న పవర్ కట్



**కొత్తూరు, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మండలంలో వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇ నరసింహా కుమార్ విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారని,ఈ విషయాన్ని స్థానిక ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణరావు వెల్లడించారు.ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు,కొత్తూరు , కర్లెమ్మ , మహాసింగి ,కుంటిభద్ర, సిర్సువాడ, పారాపురం,వసప కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

## కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కాఫీ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లి లోనీ, అన్ని డివిజన్ ల కార్మికులతో గురువారం సమావేశం నిర్వ హించారు.ఈ సందర్బం గా చిన్నయ్య పడాల్ మాట్లా డుతూ గత సంవత్సరం ఏ పి ఎఫ్ డి సి యాజమాన్యాని కి ,కాఫీ కార్మిక సంఘం (సి ఐ టి యు) మధ్య చర్చలు జరిగా యన్నారు. అయితే జరిగిన ఒప్పంద చర్చలో భాగంగా ఇచ్చిన హామీలలో నివాస గృహాలు మరామ్మత్తులు వంటి సమస్యలను కంటి తుడుపుగా తప్ప, ఏ ఒక్క సమస్య పరి ష్కారం కాలేదని అన్నారు. ప్రధానంగా సంస్థ అభివృద్ధి కోసం గత సంవత్సరం జరిగిన చర్చల లో భాగంగా కూలీ రేట్లు కార్మికులుకు పెంచక పోయినప్పటికి, ఇతర సమస్య లు పరిష్కారం కాలేదన్నారు. క్షేత్ర స్థాయిలో ఉన్న ప్లాంటేషన్ కండక్టర్ ల పోస్ట్ లను 3 నెల ల లోపు భర్తీ చేస్తామని ఒప్పం దం జరిగిందని,కానీ నేటి కీ ఏడాది పూర్తయినప్పటికీ పోస్టులు భర్తీ కాలేదన్నా రు.కాఫీ సేకరణకు ముందు గానే రోజు వారీ కూలీ,పండ్ల సేకరణ రేట్లు పెంచాలని,26 రోజులు పని దినాలు కల్పించాలనీ, వారాంతపు పేమెంట్లు ఇవ్వాలని, హెల్పర్స్ కు కనీస వేతనాలు అమలు చేయా లని,గుర్తిపు కార్డులు ఇవ్వాలని, ఈ పి ఎఫ్ సౌక ర్యం కల్పించాలని, పి ఎఫ్ సమస్య పరిష్కారం చేయాలని అన్నారు .కార్మికులకు గ్రూపు ఇన్సూరెన్స్ కల్పించాలని, కాఫీ తోటల్లో ప్రమాదాలు జరిగేతే వైద్య ఖర్చులు యాజమాన్య మే చెల్లించాలని అన్నారు. ఈ మేరకు కాఫీ కార్మికుల సమస్య లు వెంటనే పరిష్కారం చేయా లని,లేనిచో ఆందోళన ఉద్య తం చేస్తామని,అవసరం అయి తే సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్య క్రమంలో వెంకటేష్, గిరి, నాగేశ్వర రావు ,నగేష్ బాబురావు తదితరులు పాల్గొన్నారు..

## దుకాణాలు తొలగింపు తాత్కాలికమే..

**– మళ్లీ తెరుచుకున్న ఫ్లైఓవర్ వ్యాపారాలు**



**నరసన్నపేట, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి ఫ్లైఓవర్ల క్రింద వ్యాపార కార్యకలాపాలు నిర్వహించవద్దని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఇటీవల జిల్లా అధికారులు, జాతీయ రహదారి విభాగా అధికారులు దుకాణాలు తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది మూడునాళ్ల ముచ్చటగానే మిగిలింది. నరసన్నపేట పరిధిలోని సత్యవరం కూడలి, జమ్ము జంక్షన్ ప్రాంతాలలో దుకాణ సముదాయాలు తెరుచుకున్నాయి. దుకాణ యజమానులకు కొంతమంది స్థానిక అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం. కొంతమంది అధికారుల సహకారంతో దుకాణ నిర్వాహకులు వ్యాపార కార్యకలాపాలను పునరుద్ధరించారు. పండ్లు చెరుకు రసం, పువ్వులు, కొబ్బరి బొండాలు, వ్యాపారాలు మొదలయ్యాయి. ప్రధాన రహదారి కూడలి ప్రాంతాలలో రోడ్లను ఆ క్ర మి ం చ ు కొ ని వ్యాపారం నిర్వహించడం పట్ల స్థానికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు కూడా పెరిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తొలగించిన దుకాణాలను మళ్లీ పునరుద్దించడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత వారం రోజుల నుండి దుకాణాలు నిర్వహిస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## వీధి వ్యాపారులు లోక్ కళ్యాణ్ మేళాను వినియోగించుకోండి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 25, మేజర్ న్యూస్:** వీధి వ్యాపారులకు ఆర్థిక బలోపేతం దిశగా నడిపించేందుకు లోక్ కళ్యాణ్ మేళా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో లోక్ కళ్యాణ మేళా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీధి వ్యాపారుల సంక్షేమానికి అమలు చేస్తున్న లోక్ కళ్యాణ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. వీధిలో వ్యాపారం చేస్తున్న వారికి వెండింగ్ జోన్లుగా గుర్తించి, వీధి వ్యాపారులందరూ జోన్లుగా విభజించిన ప్రదేశములలో వ్యాపారము చేసుకోవాలని తెలియజేసారు. వీధి వ్యాపారులకు పీఎం స్వా నిధి యోజన పథకములో బ్యాంకర్ల ద్వారా అతి తక్కువ వడ్డీకే రుణాలు పొందే వెసులుబాటును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందించారు. హాజరైన సభ్యులందరికీ కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ పై అవేర్నెస్ కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడి మెప్మా ఎస్.వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎస్.రవికుమార్, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ పి.కామేశ్వరరావు, డిసిసి బ్యాంకు మేనేజర్ మురళీధర్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సురేష్, టిఎంసి ఎస్ వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ జయంతి





**కొత్తూరు, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదిన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవిత చరిత్ర పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ ను ఆదర్శవంతమైన రాజకీయ పార్టీగా రూపొందించిన జాతీయ రాజకీయ నాయకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు.భారత దేశానికి ఏకాగ్రత మానవవాదం అనే విలువైన సిద్ధాంతాన్ని అందించారని అన్నారు.కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం మాట్లాడుతూ గ్రామీనాభివృద్ధి, స్వదేశీ భావన ,సమాజంలోని చివరి మనిషి సంక్షేమం కొరకు విశేష కృషి చేశారని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం తన సర్వస్వాన్ని దేశానికి త్యాగం చేశారని, అన్నారు.వారి జయంతి సందర్భంగా ఆయన ఆలోచనలు స్మరించడం,సమగ్ర అభివృద్ధి చెందడమేనని అన్నారు.నైతికత స్వావలంబన,కట్టు బాట్లులను గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముందు దయాళ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహిళా నేతలు పాల్గొన్నారు.

## ఇరువర్గాల పై కేసు నమోదు

**నందిగాం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మండలం ఆనందపురం గ్రామానికి చెందిన ఇరు వర్గాల కోట్లాటలో ఇరువర్గాలపై ఏఎస్ఐ జిన్నారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు .ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బగాది రామలక్ష్మికి, తమ్మినాన మాదయ్యకు పొలంలో సాగు నీటి దగ్గర చిన్న చిన్న గొడవలు జరుగుచున్నాయి. సోమవారం రామలక్ష్మి మాదయ్యకి తిట్టిందని మాదయ్య రామలక్ష్మికి చేతితో కొట్టాడు. మేము లేని సమయంలో ఎందుకు కొట్టావని రామలక్ష్మి భర్త భీష్మారావు, కుమారుడు హేమాచలం మాదయ్యకు బుధవారం కొట్టారు. రామలక్ష్మి ఇచ్చిన ఫిర్యారుపై మాదయ్య పైన, మాదయ్య ఇచ్చిన ఫిర్యాదుపై రామలక్ష్మి భీష్మారావు, హేమాచలంపై కేసు నమోదు చేశారు.

# త్రాగునీరు సౌకర్యం కల్పించండి

**– ఎం పి పి అనూష దేవి కు వినతిపత్రం అందిస్తున్న మహిళలు గ్రామస్తులు**



**చింతపల్లి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కొమ్మంగి పెద్ద వీధి గ్రామం లో చేతి పంపు (బోర్ )మంజూరు చేసి, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు చింతపల్లి మండల అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు మాట్లాడుతూ చింతపల్లి మండలం కొమ్మంగి పెద్దవీధి గ్రామం లో సుమారు 20 కుటుంబాలకు పైగా నివసిస్తున్నా మన్నారు. కొన్నేళ్ల క్రితం గ్రామస్తుల సౌకర్యార్ధం తాగునీటి అవస రాలు తీర్చేందుకుగాను మంచి నీటి ట్యాంకును నిర్మించి, అన్ని గృహాలకు సరఫరా జరిగేదని అన్నారు.. అయితే కొద్ది నెలలుగా ఆ మంచినీటి పథకం (ట్యాంక్) మరమ్మత్తు లకు గురి కావడంతో మంచి నీరు సరఫరా నిలిచి పోయిం దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో త్రాగు నీటి అవసరాలు తీర్చుకు నేందుకు తప్పనిసరి పరి స్థితుల్లో, సుదూర ప్రాంతం లో ఉన్న ఊటగడ్డను ఆశ్రయించి, మంచినీరును తీసుకు వస్తు న్నట్లు గ్రామస్తులు ఎంపీపీ కి వివరించారు.ఈ నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధు లు స్పందించి, కొమ్మంగి పెద్దవీధి గ్రామంలో ఏర్పడిన మంచినీటి సమస్య పై దృష్టి సారించి, తాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు.

## స్కోడా ఓక్టావియా ఆర్ఎస్ కు ప్రీ బుకింగ్ లు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** స్కోడా ఆటో ఇండియా ఓ సరికొత్త లెజెండ్‌ని తిరిగి తీసుకొస్తోందని, స్కోడా ఓక్టావియా ఆర్ఎస్ ను మరల నూతనంగా ప్రవేశపెడుతున్నట్లు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. ఈ మేరకు స్కోడా ఓక్టావియా ఆర్ఎస్ కు ప్రీ బుకింగ్ లు అక్టోబర్ ఆరవ తేదీ నుంచి కానున్నాయన్నారు. దీంతో స్కోడా ఆటో వారి అత్యంత పనితీరు చూపించే సెడాన్ తిరిగి మార్కెట్లోకి వచ్చినట్లయిందన్నారు. ఈ గ్లోబల్ ఐకాన్ భారతదేశంలో పూర్తివినిర్మిత యూనిట్ (ఎఫ్ బీయూ)గా పరిమిత లభ్యతతో అందుబాటులోకి రానుందన్నారు. ఈ ప్రారంభంతో స్కోడా ఆటో ఇండియా వారు సరిలేని డ్రైవింగ్ డైనమిక్స్, అద్భుతమైన డిజైన్, సాటిలేని ఆర్ ఎస్ చైతన్యం అన్నీ కలగలసిన గొప్ప పనితీరు కనబరిచే వాహనాన్ని మళ్లీ ప్రవేశపెడుతున్నామన్నారు. ఓక్టావియా ఆర్ఎస్ మళ్లీ మార్కెట్‌లోకి రావడం తో ఈ ఏడాది మొదట్లో భారతదేశానికి గ్లోబల్ ఐకాన్ తిరిగి వస్తోందన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**– డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ఈగల్ బృందం అవగాహన కార్యక్రమం**





**చింతపల్లి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** చింతపల్లి మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో " అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐజీ పీ ఆకే. రవికృష్ణ ఆదేశాల మేరకు ఈగల్ బృందం గురు వారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఈగల్ ఇన్ స్పెక్టర్ డి. నాగార్జున మాట్లాడుతూ విద్యార్థు లు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈగల్ చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లు – ఆపరేషన్ గరుడా (మెడికల్ షాపుల తనిఖీలు), ఆపరేషన్ ఈగల్ (రైలు మార్గంలో అక్రమ రవాణా అరికట్టడం), ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ (పాఠశాల, కళాశాలల వద్ద పొగాకు ఉత్పత్తుల విక్రయం అరికట్టడం) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ డి పి ఎస్., చట్టం కఠిన శిక్షలను కలిగి ఉందని, డ్రగ్స్ క్రయవిక్రయాలు చేసినా, కలిగి ఉన్నా, రవాణాకు పాల్పడుతున్నా కఠిన శిక్షలు తప్పవన్నారు. కేసుల్లో చిక్కుకున్న ముద్దాయిల ఆస్తులు, కుటుంబ సభ్యుల ఆస్తులూ జప్తు చేసే అవకాశం ఉందని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు. డ్రగ్స్ లేదా మత్తు పదార్థాలపై సమాచారం ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 1972, వాట్సాప్ నంబర్ 8977781972 కు తెలియజేయాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పాఠశాల ఆవరణలో '1972' స్టిక్కర్లు అతికించారు. ఈగల్ క్లబ్స్ ప్రాముఖ్యతను, సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలను ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివరించారు. చివరగా విద్యార్థులందరూ ఏకకంఠంతో "డ్రగ్స్ వద్దు బ్రో " అని నినదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, ఈగల్ బృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒప్పో రెనో 14 5జీ దీపావళి ఎడిషన్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** రెనో14 సిరీస్ కు అద్భుతమైన స్పందనను కొనసాగిస్తూ ఒప్పో దీపావళి ఉత్సవ సందర్భంగా రెనో14 5జీ దీపావళి ఎడిషన్‌ను విడుదల చేస్తోంది. భారతదేశం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ప్రత్యేక ఎడిషన్ రెండు మొదటి సారి ఫీచర్లను సమన్వయం చేస్తుంది: ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక డిజైన్, ఇది మండల, నెమలి మరియు ఉత్సవ చిహ్నాలను అందంగా సమన్వయం చేస్తుంది, మరియు భారతదేశంలో మొదటిసారిగా హీట్ సెన్సిటివ్ రంగు మార్పుని చేసే సాంకేతికతని లి. ఈ ఆవిష్కరణ ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని సృష్టిస్తుంది, ఇది దీపావళి యొక్క ఆత్మనుచీకటిపై కాంతి యొక్క విజయాన్నిప్రతిబింబిస్తూ అర్థవంతంగా మరియు ఆకర్షణీయంగా ఉంటుంది.

# ఘటాల పండగలో ఘర్షణ



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** స్థానిక కొత్తమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణ రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో, ఒక్కసారిగా పండగ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. వెంటనే స్పందించిన పోలీసులు ఇరువర్గాలను వేరుచేసి పరిస్థితిని అదుపు చేశారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై సత్యనారాయణకు వివరణ అడగగా చిన్నపాటి ఘర్షణ జరిగిందని, కానీ వెంటనే పోలీసులు స్పందించి ఘర్షణను అదుపులోకి తెచ్చామని తెలిపారు. అలాగే అధిక సంఖ్యలో జాతర జరిగేటప్పుడు ఇలాంటివి తరచుగా జరుగుతూ ఉంటాయని వీటిని నియంత్రించేందుకు పోలీసు యంత్రాంగం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

## పీఎం జన్మన్ గృహాలు మంజూరు చేయాలి

**– యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు**



**చింతపల్లి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లాలో అర్హులైన పివిటీజీ కుటుంబా లన్నింటికీ పిఎం జన్మన్ గృహా లు మంజూరు చేయా లని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షుడు కొర్ర సూరిబాబు అన్నా రు.గురువారం ఆయన మాట్లాడు తూ అల్లూరి జిల్లాలో అర్హులైన పివిటీజీలు ఎంతోమంది ఉన్నప్ప టికీ వారందరికీ పిఎం జన్మన్ గృహాలు మంజూరు చేయడం లో గృహ నిర్మాణ అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి పీవీటీజీ కుటుంబా నికి పీఎం జన్మన్ గృహం మంజూరు చేయాలని , రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము లక్ష్యంగా తీసుకున్నారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా పి వి టి జి లకు మంజూరు కావలసిన ఈ పథకాన్ని కొన్నిచోట్ల గృహ నిర్మాణ శాఖ అధికారుల జాప్యం వలన అర్హులైన పీవీటీజీ కుటుంబాలు గృహాలు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారు లు స్పందించి జిల్లాలో ఉన్న పీవీటీజీ కుటుంబాలకు జన్మన్ గృహాలు మంజూరు చేయాలని ఈ సందర్భం గా ఆయన డిమాండ్ చేసారు. లేనిపక్షంలో సంబంధిత కార్యాల యాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ప్రతిభతో మైమరపించిన యువత



**విశాఖపట్నం, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా 31 వ ఎస్ ఎన్ ఏ ఐ ద్వై వార్షిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సు 2025 ఘనంగా ముగిసింది. ట్రైన్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ టుడే లీడింగ్ టుమారో ద జర్నీ ఆఫ్ ఏ నర్సింగ్ స్టూడెంట్ అనే అంశంపై సదస్సును నిర్వహించింది. ముందుగా ఫ్లోరెన్స్ నైటేంగిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన దాదాపు మూడువేల మంది విద్యార్థులు ఉత్సాహంగా రెండు రోజుల రాష్ట్ర సదస్సులో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు డాక్టర్ సి.ఆర్ షంషీర్ బేగం మాట్లాడుతూ విశాఖ వేదికగా నిర్వహించిన రెండు రోజుల సదస్సు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భాగస్వామ్యం, వారి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధానం ఎంతో అభినందనీయమన్నారు. సదస్సును సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను ప్రదర్శించిన తీరును అభిలష నీయమన్నారు.. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యదర్శి ఏపీ ఎన్.ఎం.సి రిజిస్ట్రార్ ఆచార్య కె. సుశీల మాట్లాడుతూ నిత్యం పుస్తకాలతో మమేకమై ఉండే విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక, మేధో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారన్నారు.

## సర్పంచ్ ని ఓదార్చుతున్న నరేంద్ర యాదవ్



కంచిలి, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్: కంచిలి మండలం నేషనల్ హైవే జలంత్రకోట జంక్షన్ వద్ద బుధవారం రాత్రి 11గంటలకు స్టార్ దాబా దగ్గర జరిగిన లారి దుర్ఘటనలో జలంత్రకోట సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందం తండ్రి గారైన డొక్కరి దండాసి తుదిశ్వాసవిడిచారు. డొక్కరి దండాసి గారి పార్థివదేహం వద్ద నివాళులు అర్పించిన నర్తు నరేంద్ర యాదవ్ వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ పార్థివ దేహం వద్ద రోదిస్తున్న కుమారుణ్ణి ఓదారుస్తున్న వైస్సార్సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ గారు

## పశువుల వ్యాధుల పట్ల పెంపకం దారులు నిర్లక్ష్యం వహించవద్దు

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామ్మోహన్ రావు



**రావికమతం, సెప్టెంబర్ 25 మేజర్‌న్యూస్:** పశువులకు సోకే వివిధ రకాల వ్యాధుల పట్ల పెంపకం దారులు నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామ్మోహన్ రావు హితవు పలికారు. మండలంలో జెడ్. బెన్నవరం పంచాయతీ కిత్తం పేటలో గురువారం నిర్వహించిన మెగా పశు వైద్య శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పశువులు ఆహారం తినకపోయినా, పాలు ఇవ్వకపోయినా, అదేపనిగా అరుస్తున్న ఏదొక వ్యాధి సోకిందని గుర్తించి సమీపంలో ఉన్న పశు వైద్య అధికారి వద్దకు తరలించి చికిత్స అందజేయాలని కోరారు. అలాగే గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం శిబిరానికి వచ్చిన 67 పశువులకు గర్భకోశ చికిత్సలకు , 127 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు ను రోలుగుంట పశు వైద్య కేంద్ర వైద్యాధికారి సురేష్, కొత్తకోట పశు వైద్య కేంద్ర వైద్యాధికారిణి భాలతేజ, చోద్యం పశు వైద్య కేంద్రం వైద్యాధికారి సురేష్, బుచ్చంపేట పశువైద్య కేంద్ర వైద్యాధికారులు దమయంతి, ప్రతాప్ లు వైద్య సహాయం అందజేశారు ఉమ్మడి. విశాఖ జిల్లా పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో 46 ఉచిత పశు వైద్య కేంద్రాలు నిర్వహించాల్సి ఉండగా ఇంతవరకు 10 కేంద్రాలలో శిబిరాలు నిర్వహించామని పశుగణాభివృద్ధి సంస్థ నోడల్ ఆఫీసర్ సౌజన్య తెలిపారు. 30 లేగ దూడల ప్రదర్శన లు చేయాల్సి ఉందన్నారు. అనకాపల్లి జిల్లాలో 2,46,100 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయవలసి ఉండగా ఇంతవరకు 79,360 పశు వులకు టీకాలు వేసామని. అక్టోబర్ 15 నాటికి లక్ష్యాలను చేరుకోగలమని అనకాపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ నోడల్ అధికారి గౌతమ్ వర్మ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు సాలపు రమేష్, మాజీ సర్పంచ్ కర్రి అర్జున, సర్పంచ్ పెద్దిరెడ్ల రామలక్ష్మి, కల్యాణపులోవ రిజర్వాయర్ వైస్ చైర్మన్ పెద్దిరెడ్ల నాగేశ్వరరావు ఎండిఓ మహేష్, మండల పరిషత్ పరిపాలనాధికారి సీతారామస్వామి పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

### - పెంటకోట విజయ్



**మునగపాక, సెప్టెంబర్ 25 మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు పెంటకోట విజయ్ అధ్యక్షతన గొల్లలపాలెం వాడ్రపల్లి తిమ్మరాజుపేట పంచాయతీల నాయకులతో సమీక్ష సమావేశం గురువారం ఏర్పాటుచేశారు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అధిష్టానానికి గౌరవించి కూటమి ధర్మాన్ని కట్టుబడి ప్రతి ఒక్కరూ పనిచేసే పార్టీ ప్రతిష్టను గౌరవంగా కాపాడాలని ప్రభుత్వ పథకాల మీద ప్రజలకుఅవగాహన తీసుకువెళ్లాలని సూపర్ సిక్స్ పథకాల మీద కూడా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ ప్రతిష్టకు పాటుపడతారని కోరారు ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్న కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీను వాసు రావు, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, పిఏసిఎస్ అధ్యక్షులు ఉల్లూరు నూక నరసింగ రావు,కాంగ్రేగుల శంకర్, దొడ్డి కృష్ణ, రమేష్, మద్దాల కృష్ణ,మల్లవరపు నరసింగ రావు గొల్లపాలెం సర్పంచ్ వెంక నాయుదుశేషు అప్పలరాజు. బివి రమణ సూరిసెట్టి రాములు బాలాజీ. దాడి జగన్నాధరావు దాడి భీమ నాయుడు,మల్ల శేషు తదితరులు పాల్గొన్నారు

## 27 న తోడు పెద్దు అచ్చిపోత కార్యక్రమం



**మునగపాక, సెప్టెంబర్ 25 మేజర్‌న్యూస్:** మండలం లో నాగులపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన వరాహ లక్ష్మీనరసింహస్వామి ( తాడుపెద్దు ) అచ్చు పోత కార్యక్రమం 27వ తేదీ శనివారం ఘనంగా నిర్వహించుటకు, పోలమర శెట్టి వారి సేవా గరిడి బృందం, మరియు గొబ్బూరు రాములు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, గురు వారం రాట మహోత్సవం,గోడపత్రిక ఆవిష్కరణ నిర్వహించారు, ఈ తాడుపెద్దు విరాళ దాత పోలమరశెట్టి సురేష్, రూప దంపతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో మల్ల ఉమామహేశ్వరరావు, మల్ల కాశేశ్వరరావు, మల్ల అప్పలనాయుడు, పోలమరశెట్టి నూకలయ్య, జగన్, హరి,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు పై ముగిసిన శిక్షణ శిబిరం



**రావికమతం, సెప్టెంబర్ 25 మేజర్‌న్యూస్:** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ గురువారంతో ముగిసింది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో రావికమతం బుచ్చయ్యపేట మండలాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఐక్యరాజ్యసమితి పేర్కొన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు పై శిక్షణ నిర్వహించారు. విద్య, ఆరోగ్యం లింగ వివక్షత, స్వచ్ఛమైన త్రాగునీరు తదితర 13 లక్ష్యాలు 2030 సంవత్సరానికి చేరుకోవాలని ఐకరాజ్యసమితి పేర్కొంది. దీనికోసం గ్రామస్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాలపై శిక్షణ లో తెలియజేసిన అంశాలను అమలు చేయాలని ఎండిఓ మహేష్ కోరారు. రెండు మండలాలు లక్ష్యాలు చేరుకొని జిల్లాలో ముందంజలో ఉండాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివ, రావికమతం మండల పరిషత్ పరిపాలన అధికారి ఎన్. సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేడివాడ హై స్కూల్ విద్యార్థినిలకు సైకిళ్లు వితరణ



**రావికమతం, సెప్టెంబర్ 25 మేజర్‌న్యూస్:** మేడివాడ హైస్కూల్ విద్యార్థినిలు నలుగురు కు విజయనగరం జిల్లా రామభద్రపురంలో గురువారం సైకిళ్ళు ను వసుదైక కుటుంబం సంస్థ అందజేసింది. తల్లి తండ్రి లేని విద్యార్థినిలకు ఈ సంస్థ ఉచితంగా సైకిళ్లు అందజేస్తుందని తెలిసి ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి నాయుడు తమ పాఠశాలకు చెందిన తల్లితండ్రులు లేని ఆరుగురు విద్యార్థినిలు కు సైకిళ్లు ఇవ్వాలని దరఖాస్తు చేశారు. ఈ మేరకు వీరి లో నలుగురు కు సైకిళ్లు ఇస్తామని వర్తమానం అందడంతో లబ్ధిదారులతో కలిసి ఉపాధ్యాయుడు రామచంద్రపురం వెళ్లారు . అక్కడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో జి.సిరిశ్రీ, చంద్రన కుమారి, సీత హిమజ, గంటా హేమశ్రీ లకు వసుదైక కుటుంబం సంస్థ నిర్వాహకులు సైకిళ్లు అందజేశారు. వీటిని ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు త్రిచక్ర వాహనంలో మేడివాడ తీసుకొచ్చారు.

## భవానీ భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక కౌంటర్



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని విజయవాడకు వెళ్లే భవానీ భక్తుల బస్సుల బుకింగ్ నిమిత్తం నర్సీపట్నం ఆర్టీసీ బస్ స్టేషన్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. ధీరజ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. భక్తుల సౌకర్యార్థం వివిధ ప్యాకేజీలలో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే, ఒక గ్రామం నుండి కనీసం 50 మంది భక్తులు ఉంటే ఆ గ్రామం నుంచే ప్రత్యేక బస్సు నడపబడుతుందని వెల్లడించారు. మరిన్ని వివరాలకు నర్సీపట్నం ఆర్టీసీ ఎంక్వైరీ నంబర్ 9493211969, , 9494811855 అధికారులు సూచించారు.

## 13 వ వార్డు దారపాలెంలో అదనపు అక్రమ నిర్మాణం

- చక్రం తిప్పుతున్న తెలుగు తమ్ముడు
- సచివాలయం కార్యదర్శి మౌన వ్రతం
- చోద్యం చూస్తున్న ఏసిపి శాస్త్రి, టిపిఓ శ్రీలక్ష్మి



**ఆరిలోవ, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డులో ఓ తెలుగు తమ్ముడు భవన నిర్మాణాలపై చక్రం తిప్పుతూ విలేకరుల పేరుతో లక్షలు దోచేసు కుంటున్నారు. టిడిపిలో అవతారం ఎత్తిన తమ్ముడు అమాయక చక్రవర్తిలా ఉంటూ కొత్త అక్రమ భవనాల వద్ద స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ సచివాలయం కార్యదర్శులను భయపెడుతూ సొమ్ములు చేసుకుంటున్నాడు. స్థానిక కార్పొరేటర్ అండతో మరింత గా చెలరేగిపోతున్నాడు. వివరాల్లోకి వెళితే దారపాలెం 12 వ సచివాలయం పరిధిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి వర్మ రాజు అనే వ్యక్తి జీవీఎంసీ కి ఆదాయానికి గండి కొడుతూ అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టి భవనానికి ఏమి జరగకుండా ఓ తెలుగు తమ్ముణ్ని అడ్డుపెట్టాడు. ఆ తమ్ముడు నేను ఎమ్మెల్యే మనిషిని ఆ భవనంపై కమిషనర్ కూడా ఏమీ చేయలేరు. అని చెప్పి భవన యజమాని వద్ద నుంచి లక్షలు సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రం అభివృద్ధి దిశగా పోరాడుతుంటే జీవీఎంసీ చెందవలసిన సొమ్మును ఎమ్మెల్యే పేరు చెప్పి అక్రమంగా దోచుకుంటున్నారు. ఇటువంటి వారిపై ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టి సారించి వారిని పార్టీ నుంచి తొలగించాలని స్థానిక ప్రజలు కోరారు. ఇప్పటికైనా అక్రమ అదనపు అంతస్తు పై టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రి, టిపిఓ శ్రీలక్ష్మి కళ్ళు తెరిచి చర్యలు తీసుకొని, అదనపు అంతస్తులు పూర్తిగా తొలగించాలని స్థానికులు కోరారు.

# స్వస్తి నారి స్వసక్తి పరివార్ కా□క్రమం

**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ ( ఎస్ ఎన్ ఎస్ ఏ పి ")ఆరోగ్యవంతమైన మహిళలు, శక్తివంతమైన కుటుంబాలు" కార్యక్రమం భాగంగా, 53వ వార్డు, శివనగర్, మర్రిపాలెం, ఎఫ్సీఐ గోడౌన్ వద్ద యూపీహెచ్సీ ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు. శ్యామల దీపిక మాట్లాడుతూ, మహిళలంతా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ఆరోగ్యంగా ఉండి కుటుంబాన్ని సంతోషంగా ఉంచాలని సూచించారు. ఆమె కూడా ఈ సందర్భంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ అనూష , మహతేష్ గారు, రుతుష , ఉమా గారు, శరత్ , ఆశ వర్కర్లు , ఏఎన్ఎంలు ,టిడిపి వార్డు అధ్యక్షురాలు నర్సు కుమారి, జనసేన వార్డు అధ్యక్షులు దివాకర్ , ఆది బాబు బ్రహ్మం గారు, గుజ్జు నారాయణరెడ్డి , రాంబాబు



గారు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరానికి బీజేపీ యువ నాయకులు శ్రీ సునీల్ అగర్వాల్ , శ్రీమతి శ్యామల దీపిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## చివరి రోజు పోటెత్తిన భక్త జన సందోహం


**– అంబరాన్ని తాకిన కొత్తమ్మ జాతర శతాబ్ది ఉత్సవాలు**

**– భక్తుల తాకిడితో కిటకిటలాడిన కోటబొమ్మాళి**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** మూడు రోజులుగా జరుగుతున్న స్దానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర శతాబ్ది ఉత్సవాలు, గురువారం భక్తుల తాకిడితో అంబరాన్ని తాకాయి. అత్యంత వైభవంగా సాగిన ఈ ఉత్సవాలు గురువారం వేకువజాము నుండే భక్తులు వేలాది సంఖ్యలో క్యూలైన్లలో బారులు తీరి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. వేకువ జాము నుండే భక్తులు వేలాది సంఖ్యలో కొత్తమ్మతల్లిని దర్శించుకోవడంతో కోటబొమ్మాళి భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు చీర, పళ్లుకాయలు, కోడిపుంజు, మేక, గొర్రె పోతులను బలి ఇచ్చి మ్రొక్కుబడులను తీర్చుకున్నారు. కొత్తపేట జంక్షన్ నుండి కోటబొమ్మాళి వరకు రెండు కిలోమీటర్లు దారి పొడవున అడుగు వేయడానికి వీలు లేని విదంగా భక్తుల రద్దీ ఉండడంతో పాదచారులు, వాహనదారులు నానా అవస్దలు పడవలసి వచ్చింది. పోలీస్ శాఖ వారు ట్రాపిక్ కంట్రోల్ చేయడానికి పలు చోట్ల వాహనాలను పార్కింగ్ చేయించారు. పగటి పూట గ్రామంలో పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులు భక్తులను అలరించాయి. స్దానిక రెడ్డిక వీదిలో గల కమ్మకట్టు చిన్నఅప్పలస్వామి ఇంటి నుండి అమ్మవారి జంగిడిని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు మద్య తీసుకురాగా మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారి దండకం చదివి తల్లిని చల్లదనం చేసారు. మెయిన్‌రోడ్డులో పోస్టు ఆఫీస్ అవరణలో రైసు మిల్లర్ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రజాపిత బ్రహ్మకూమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంకు చెందిన ఓంశాంతి వారు ఆద్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆలోచింపజేసాయి. రెండు కిలోమీటర్లు పొడవున పుట్‌పాత్ దుకాణాలు వెలవడంతో భక్తులు షాపింగ్ చేసుకోవడానికి మంచి అవకాశం కలగడంతో వారి వ్యాపారాలు బాగా జరిగాయి. ఈ సారి ఉత్సవాలకు ఎగ్జిబిషన్‌లో గల జ్కెంట్‌వీల్, శాంతారా, టోరాటోరా, సలంబో, బ్రేక్ డ్యాన్స్‌తో పాటు స్విమ్మింగ్, రైలు, బెలూన్ వంటివి చిన్న పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో భక్తులు మూడు రోజులు కూడా చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి అదిక సంఖ్యలో విచ్చేసారు. మొత్తం మీద ఈ సారి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరగడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే అమ్మవారికి దర్శించుకున్న భక్తులకు ఆలయకమిటి సభ్యులు 40వేలు మందికి అన్నదాన

## మద్యం మత్తులో మం□హూమం



**కంచిలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** కంచిలి మండలం జలంత్రకోట జంక్షన్ జాతీయ రహదారి అనుకొనివున్న స్టార్ దాబా నందు బుధవారం రాత్రి 10.30 గంటల లకు ఓ లారీ డ్రైవర్ వీరంగం సృష్టించాడు.హైవే ప్రక్కనున్న దాబా వద్ద బుధవారం రాత్రి ఒడిషా నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న భారీ కంటైనర్ ఆగింది. లారీ డ్రైవర్ అబ్రార్ ఖాన్ కావలసిన ఆహారాన్ని తిన్నారు.దాబా యజమాని మహమ్మద్ అయూబ్ (56) డబ్బులు అడుగగా డ్రైవర్ ఎబ్రార్ ఖాన్ ఆయన పై కేకలేసి లారీతో తొక్కేసి వెళిపోతుంటే అక్కడున్న పాలు ఇచ్చే రైతు డొక్కరి పెద్ద దండాసి అడ్డగించగ తనపై కుడా కంటైనర్ తొక్కించాడు.తిన్న డబ్బులు అడిగినందుకు రెండు ప్రణాలు బలిగొన్న లారీ డ్రైవర్ పరారై ప్రయత్నం చేయడంతో హొటల్ సిబ్బంది వాడిని పట్టుకున్నారు. హొటల్ ఓనర్ ఘనస్థలంలో మృతిచెందగ ,పాల వ్యాపారి డొక్కరి పెద్ద దండాసి( 68) రక్తస్రావం తో పడివున్న తనను అంబులెన్స్ లో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెల్లినప్పటికి మార్గమద్యంలో మృతిచెందారు.పాల రైతు డొక్కరి దండాసికి ఈ ప్రాంతంలో మంచి సేవకునిగ పేరుంది.తన కుమారుడు డొక్కరి బ్రహ్మనందం జలంత్రకోట సర్పంచ్ వున్నారు.దండాసికి బార్య శాంతమ్మ కుమారులు డొక్కరి శంకరరావు, డొక్కరి బ్రహ్మనందం కుమార్తె కొర్రాయి జ్యోతిలు వున్నారు.దాబాలో వున్న వ్యక్తి లు లారీని పట్టుకొని పోలీసులకు సమాచారం అందజేసారు.సమాచారం అందుకున్న సోంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగరాజు,కంచిలి ఎస్సై పి పారినాయుడు సిబ్బందితో కలసి రంగ ప్రవేశం చేసి నిందుతుడ్ని అరెస్టు చేసారు.మృతదేహాలను పొస్టు మార్టం నిమిత్తం సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరి మృతులతో సోంపేటలో విషాదచాయలు అలముకున్నాయి.

## తప్పిపోయిన చిన్నారిని క్షణాల్లో పట్టుకున్న ఔట్ పోస్ట్ పోలీసులు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిలో జరుగుతున్న కొత్తమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా విశేష భక్తజన సందోహం మధ్య గురువారం కోటబొమ్మాళి పరిసర ప్రాతంకి చెందిన ఓ కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో ఓ



చిన్నారి తన తల్లిదండ్రుల నుండి తప్పిపోయిన ఘటన చోటు చేసుకుంది. ఈ విషయం గమనించిన ఔట్ పోస్ట్ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా స్పందించి చిన్నారిని సురక్షితంగా తమ వద్ద ఉంచి, వెంటనే సమాచారం సేకరించి, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ (మైక్) ద్వారా తల్లిదండ్రులను గుర్తించి చిన్నారిని వారి వద్దకు అప్పగించారు.పోలీసుల ఈ చర్య పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఉత్సవాల సమయంలో పోలీసులు కేవలం భద్రతకే కాకుండా మానవతా దృక్పథంతో కూడా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. సదురు విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఉత్సవాలులో ప్రజల భద్రత,వారి కుటుంబ సభ్యుల నిరక్షణ జిల్లా పోలీసుల ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అనకాపల్లి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు పంచాయతీ పరిధిలోని 33 /11 కేవీ కసింకోట సబ్‌స్టేషన్ మరమ్మతులు, హెచ్ టి/ ఎల్ టి లైన్లు కింద ఉన్న చెట్టుకొమ్మలు తొలగింపు కారణంగా కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలో గల కొత్తూరు, సత్యనారాయణపురం, మూలపేట, వేటజంగాలపాలెం, కూండ్రం, కుంచంగి, రొంగలివానిపాలెం, సంపతిపురం, పిసినికాడ గ్రామాలకు శు క్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గృహ అవసరాలు, వ్యవసాయ విద్యుత్ సరాఫరాలను నిలిపివేయడం జరుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహరించాలని ఆయన కోరారు.

## డిప్యూటీ ఎండిఓగా ఎన్. సీతారామస్వామి



**రావికమతం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ డిప్యూటీ ఎండిఓగా ఎన్. సీతారామ స్వామికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ గురువారం పొద్దుపోయాక జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ ఎండిఓ హెచ్. భానోజీ కి ప్రమోషన్ రావడంతో కోనసీమ జిల్లాకు బదిలీ అయ్యారు దీంతో ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పరిపాలన అధికారి ఎన్ సీతారామస్వామికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు ఇక్కడకు చేరుకున్నాయి.. గతం లో ఇక్కడ పనిచేస్తున్న ఎండిఓ వెంకన్న బాబు పదవి విరమణ చేయడం తో ఖాళీ అయిన స్థానంలో రెండు నెలలపాటు పరిపాలన అధికారి సీతారామస్వామి ఎండిఓ గా కూడా వ్యవహరించారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**పద్మనాభం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మానవతా వాదం సిద్ధాంతకర్త దీన్ దయాల్ కు భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల ఇంచార్జ్ రూపాకుల రవికుమార్ ఘన నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండలం కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో పాల్గొన్న రూపాకుల రవికుమార్ ముందుగా ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్ దయాల్ 1916 సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్లోని మధురలో జన్మించారని అన్నారు రాష్ట్రీయ స్వయంసేవక్ అధ్యక్షుడిగా సేవలందించారని, హిందూమత అభివృద్ధికి కృషి చేశారని శ్యాం ప్రసాద్ ముఖర్జీ సన్నీ హితుడుగా ఉన్నారని అన్నారు మానవుని, శరీరం, మనసు, తెలివితేటలు ఆత్మ యొక్క ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే మానవతావాదాన్ని దీన్ దయాల్ ఉపాధ్యాయ రూపొందించారని అన్నారు విదేశీ సంస్కరణల నుంచి స్వదేశీ సంస్కరణలకు మార్పు రావాలని కోరారు దేశము ప్రాచీన సంస్కృతికి నిలయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ మండలం బిజెపి ఉపాధ్యక్షులు పాలూరు కృష్ణారావు, మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిరీపురపు వెంకట్రావు, ఉపాధ్యక్షుడు హంస మహేష్, కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి, రామకృష్ణ, బి నందిని, కలగర్ల పేర్రాజు, పాల్గొని ఘన నివాళులర్పించారు.

# ప్రొఫెసర్ శివప్రసాద్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**ఆనందపురం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీలోగల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ హెచ్ఓడిగా 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న డాక్టర్ బుదిరెడ్డి .శివప్రసాద్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించారు. ఈ అవార్డును జోహార్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ గురజాడ, విజయనగరం జేఎన్టీయూ వైస్చార్ ప్రొఫెసర్ జి రాజ్యలక్ష్మి చేతులమీదుగా ఈ అవార్డును శివప్రసాద్ కు ప్రధానం చేశారు. సిఎస్సి ఇండియా ప్రకటించిన అవార్డు శివప్రసాద్ బోధనా పరిశోధన విద్యా నాయకత్వ రంగాలలో చేసిన విశిష్ట కృషికి సేవలకు గుర్తిస్తూ అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన తీరు ఆయన మానసిక అస్థిరత్వానికి నిదర్శనం..

**- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారు..**

**- వై.యస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె రాజు**



**విశాఖపట్నం, సెప్టెంబరు 25, మేజర్‌న్యూస్:** అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన తీరు ఆయన మానసిక అస్థిరత్వానికి నిదర్శనం ఈరోజు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి గురించి బాలకృష్ణ గారు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఆయన అహంకారాన్ని అహంభావాన్ని ఈరోజు అసెంబ్లీలో చూపించడం జరిగింది. ముఖ్యంగా అసెంబ్లీ ప్రొటోకాల్స్ కూడా పాటించకుండా అసెంబ్లీలో గుండిలిప్పి నెత్తిమీద కళ్ళజోడు పెట్టుకొని అధికారం ఉంది కదా మాబావ ముఖ్యమంత్రి కదా మాఅల్లుడు షాడో ముఖ్యమంత్రి కదా అని ఈరకంగా అహంకారకంగా మాట్లాడటాన్నీ మేము తీవ్రంగా కండిస్తున్నాము. ముఖ్యంగా మొదటి నుండి బాలకృష్ణ గారికి చిరంజీవి గారిని చూస్తే ఒక అసూయ చిరంజీవి గారిపై ఆయనికి ఉన్న అసూయని ఆరోజు అసెంబ్లీలో వాడు,వీడు అని వెళ్లగక్కడం జరిగింది.ముఖ్యంగా ఒక మాజీ ముఖ్యమంత్రిని ఈవిదంగా మాట్లాడటం దాన్ని సభలో స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తులు కూడా వెరీగుడ్ అనడాన్ని కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎవరైతే మానసికంగా అస్థిరత్వ0గా ఉంటారో ఇలాంటి వాళ్ళే వెర్రి చేష్టలు, పిచ్చి చేష్టలు చేస్తావుంటారు దాన్నే సైకోఇజం అంటారు.ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఏవిదంగా వెర్రి చేష్టలు, పిచ్చి చేష్టలు చేస్తుందో చూస్తావున్నాం ఈవిదంగానే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారు.గతంలో కూడా ఇదే మానసిక అస్థిరత్వంతో బాలకృష్ణ మాట్లాడుతూ ఆడవాళ్లు కనిపిస్తే ముద్దేనా పెట్టాలి, కడుపైన చేయాలని మాట్లాడటం, అభిమానులను కొట్టడం, వేదికలుమీద మైక్ లు విసరడం చూసాము. ఏది ఏమైనా ప్రజలు ఇచ్చిన అధికారంతో సహకారంతో మాట్లాడుతున్న కూటమి నాయకులు ముఖ్యంగా బాలకృష్ణ గారు తక్షణం గౌ" శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.

## భీమిలి లో ఏక్ దిన్, ఎక్ సాత్, ఏక్ గంట



**భీమిలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగరపాలక సంస్థ కమీషనర్ జీవీఎంసి వారి ఆదేశాలు మేరకు జోన్ - %×% భీమిలి పరిధిలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా లిఏక్ దిన్, ఎక్ సాత్, ఏక్ గంట కార్యక్రమమును జోన్ 1 జీవీఎంసీ లో ఉన్న నాలుగు వార్డులలోను నిర్వహించటం జరిగింది. నాలుగో వార్డులో ఉన్న రామాద్రి వద్ద జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు పాల్గొని బీచ్ లో ఉన్న చెత్తను తొలగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు , శానిటరీ సూపర్వైజర్ బి మహాలక్ష్మి నాయుడు ,శానిటేషన్ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది,జోనల్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొనడం జరిగింది.

## భీమిలి బీచ్ లో స్వచాతే హే సేవా కార్యక్రమం




**అనందపురం, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస లో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో భీమిలి బీచ్ లో స్వచాతే హే సేవా2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో చెత్తా చెదారాన్ని సేకరించి పారవేశారు. ఈ కార్యక్రమాల్లో మేనేజర్ ఎస్. రామునాయుడు, అసిస్టెంట్ మేనేజర్ గౌతం, క్యాసియర్ కామేష్, రామదాసు పాల్గొన్నారు.

## పీఎసిఎస్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**భీమిలి, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** స్థానిక మండలం తగరపువలస ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యవర్గం బాధ్యతలను స్వీకరించారు. కార్యవర్గ అధ్యక్షుడుగా పూసపాటి గోపాలకృష్ణ వర్మ (చంటి రాజు ),డైరెక్టర్లుగా పొట్నూరు.రాము,నమ్మి. సత్యారావులతో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ పివి శారద రావు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా గోపాలకృష్ణ వర్మ మాట్లాడుతూ... రైతులకు అన్ని విధాల సహకరిస్తూ సకాలంలో బ్యాంకు నుండి రుణాలు అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ అవకాశం ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే గంటా.శ్రీనివాసరావుకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి ఉమా మహేశ్వరరావు,మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సరగడ. అప్పారావు,జిల్లా పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి డిఎన్ రాజు,తాళ్లవలస పంచాయతీ ఉప సర్పంచ్ సింగపూర్ బుజ్జి, ఎంపీటీసీ కోరాడ రమణ, గొలగాని.రాము,కొయ్య. రామకృష్ణ,ఎరుసు.శంకర్ రెడ్డి, వేణు రాజు,ఏరుసు.సన్యాసి రెడ్డి, రాజబాబు,చుక్క లక్ష్మణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో ఘనంగా ప్రపంచ ఫార్మాసిస్ట్ డే 2025 వేడుకలు



**తగరపువలస, సెప్టెంబర్ 25, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాష్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ డే వేడుకలను అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిలతో జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన భారతదేశంలో పురాతన కాలము నుంచి ధన్వంతరి వైద్య రంగంలో అనేక మార్పులు తీసికొని వచ్చి రోగాలకు సరైన చికిత్స అందించేవారు. ప్రస్తుతం ఫార్మసీ రంగములో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. అనేక రకాలైన వ్యాధులు బారి నుంచి మనల్ని మనం రక్షించుకునేందుకు అనేక పరిశోధనలు జరిపి మందులను కనుగొన్నారు. ఫార్మసీ రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయి, మీరందరూ బాగా కష్టపడి చదివి, భవిష్యత్తులో ప్రయోగత్మక నైపుణ్యాలను కలిగి మంచి ఉద్యోగాలు సంపాదించి మీ తల్లిదండ్రులకి, మీరు చదువుకున్న సంస్థకి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ భవ్య మంజీర పాత్రుని %–% సైంటిస్ట్ %డ% డిప్యూటీ మేనేజర్, %చీ=ణజ%, విశాఖపట్నం మాట్లాడుతూ మీ ఆరోగ్యం మీ చేతుల్లో వుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అనేది చాలా అన్వేషణ జరుపుతుంది, సమాజంలో ఎదుర్కొన్న వ్యాధుల సమస్యల్ని, వాటిని నివారణకు కావలసిన మందులను ఉత్పత్తి చేస్తుంది. ఫార్మసీ రంగములో నూతన ఉత్పత్తులకు మన దేశంలో పేటెంట్ హక్కులు కలిగి ఉన్నదని %చీ=ణజ% యువతకు పరిశోధనకు, నైపుణ్యతకు ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఆర్. లలిత డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, విజయనగరం మాట్లాడుతూ మందుల్ని కొనేటప్పుడు డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా ఉండాలి. అలాగే మందులపైన ఎక్స్పైరీ డేట్ ని చూసుకోని కొనాలి. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. సమాజంలో ప్రజలకు మందుల యొక్క వాడకం గురించి, వ్యాధుల నివారణ గురించి అవగాహనను ప్రజలకు తెలియ చేయాలన్నారు. డాక్టర్ అనురాధ దరిమిరెడ్డి కార్డియాలజిస్ట్, అపోలో ఆసుపత్రులు, విశాఖపట్నం మాట్లాడుతూ గుండెకు సంబందించిన సమస్యలు వాటిని నివారించే మార్గాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. గుండె సమస్యలు వచ్చినప్పుడు మన అవయవాల్లో ఎటువంటి మార్పులు కలుగుతాయో వాటి గురించి వివరించారు. ఆరోగ్యం పైన శ్రద్ధ పెట్టాలని చెప్పారు. విద్యార్థులకు చదువు మీద దృష్టి పెట్టి చెడు వ్యసనాలకు బానిస కావద్దని చెప్పారు, అలాగే ప్రస్తుత సమాజములో యుక్త వయస్సు వారు ఎక్కువగా గుండె సంబందించిన వ్యాధులను ఎదుర్కొంటున్నారు, కోపం, చిరాకు, ఒత్తిడికి గురికావద్దు అని హితవు పలికారు. డాక్టర్ హరిహరన్ సుకుమారన్ %–% హెడ్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్, గ్లెనీగల్స్ మెడిసిటీ, చెన్నై మాట్లాడుతూ ఫార్మకాలజి మీద విద్యార్థులకు అవగాహనా శ్రద్ధ కలిగి ఉండాలని చెప్పారు. అలాగే జంతువులను కూడా సులువుగా పట్టుకొని విధానం తెలుసుకోవాలన్నారు.